

## దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి

-ఖమ్మం జిల్లా కలెక్టర్ విపి గౌతమ్

16లో...

ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం




# వార్త

మంగళవారం 18, అక్టోబర్ 2022 16 పేజీలు





రుణాల పేరిట మోసానికి పాల్పడ్డారంటూ నామాపై ఈడీ కేసు

గతంలోనే రూ.67కోట్లను విలువ చేసే స్థిరాస్తుల జప్తు

మధుకాన్ ప్రాజెక్ట్స్ ప్రధాన కార్యాలయాలన్నీ జప్తు చేసిన ఈడీ

2లో..

## నామా నాగేశ్వరరావు..
# ఆస్తులు జప్తు

ఒకే సమయంలో మూడు చోట్ల దాడులు

నామా నాగేశ్వరరావుకు ఆర్థిక నేరాల దర్యాప్తు సంస్థ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ) సోమవారం షాకిచ్చింది. హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్ పరిధిలో ఉన్న మధుకాన్ ప్రాజెక్ట్స్ ప్రధాన కార్యాలయం సహా సంస్థకు చెందిన 28 స్థిరాస్తులను జప్తు చేసింది. వీటి విలువ రూ.80.65 కోట్లుగా ఈడీ వెల్లడించింది.

ఖమ్మం క్రైం, ప్రభాతవార్త, అక్టోబర్ 17

నామా ఆధ్వర్యంలోని మధుకాన్ ప్రాజెక్ట్స్ రుణాల పేరిట మోసానికి పాల్పడిందంటూ ఇదివరకే ఈడీ కేసు నమోదు చేసిన సంగది తెలిసిందే. అంతేకాకుండా ఇదివరకే నామా కంపెనీల్లో సోదాలు చేపట్టిన ఈడీ గతంలోనే రూ.67కోట్ల మేర ఆస్తులను




## పువ్వాడ..
# ప్రజా దర్బార్

2లో..

ప్రజలతో నేరుగా మంత్రి ముఖాముఖి

ప్రజా సమస్యలకు సత్వరమే పరిష్కార మార్గం

రఘునాథపాలెం, అక్టోబర్ 17 ప్రభాతవార్త:

రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ ప్రజల సమస్యలను నేరుగా వినాలనే లక్ష్యంతో మధ్య వర్తులతో సంబంధం లేకుండా ప్రజలతో ముఖాముఖి ప్రజాదర్బార్ నిర్వహించారు. నియోజకవర్గంలో అందుబాటులో ఉంటున్న సమయంలో ప్రజలు ఎలాంటి సమస్యలు ఉన్నా తన వద్దకు వచ్చి విన్నవిస్తే సత్వరమే పరిష్కార



## తెర్రం పోలీస్ స్టేషన్‌పై మావోయిస్టుల మెరుపు దాడి

-అప్రమత్తం అయిన భద్రతా బలగాలు

-ఏఎస్ఐకి గాయాలు



చర్ల ప్రభాతవార్త:

చత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని ఊసూరు బ్లాక్‌లోని తెర్రం పోలీస్ స్టేషన్‌పై శనివారం అర్ధరాత్రి మావోయిస్టులు కాల్పులకు పాల్పడ్డారు. ఈ కాల్పుల్లో ఏఎస్ఐ రాకేష్, సూర్యవంశీకి గాయాలయ్యాయి. మావోల మెరుపుదాడి నుండి అప్రమత్తం అయన భద్రతా బలగాలు ఎదురు కాల్పులు జరిపారు. దీంతో మావోయిస్టులు అక్కడ నుండి జారుకున్నారు. మావోయిస్టుల కాల్పుల్లో గాయాపడిన ఏఎస్ఐని హుటాహుటిన హాస్పటల్‌కి తరలించి చికిత్సనందించారు.



16లో...

## ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న పోస్టుల వివరాలు అందజేయాలి

- జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్

## బాబోయ్.. కరెంట్ బిల్లు

దమ్మపేట రూరల్, ప్రభాతవార్త : ప్రజలకు నిత్యవసరాలు ఎంత అవసరమో... కరెంట్ కూడా అంతకన్నా అవసరం ఉంటుందనే అవకాశాన్ని విద్యుత్ శాఖాధికారులు బాగా ఉపయోగించుకుంటున్నారు. దీనితో విద్యుత్ బిల్లులు వారి ఇష్టానుసారంగా బాదుతున్నారు. వాస్తవంగా ఇంటికి ఉపయోగిస్తున్న విద్యుత్‌కు ప్రతి నెలా క్రమం తప్పకుండా 30రోజులు లేదా 28 రోజులకు మీటర్ రీడింగ్ తీస్తే వాస్తవంగా యూనిట్ ధరల ప్రకారం బిల్లులు చెల్లించడంలో ఎవరికీ ఇబ్బందులు తలెత్తవు. కానీ విద్యుత్ శాఖలో కొత్తరకం దందాను చేస్తూ పేద, మధ్యతరగతి ప్రజల నుండి అధిక బిల్లులు రాబడుతూ వారి దైనందిన సంపాదనను జలగల్లా పీల్చుకుంటున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు.




మధ్య తరగతి ప్రజలకు భారంగా విద్యుత్ బిల్లులు

30రోజులు దాటిన తర్వాత రీడింగ్ తీస్తున్న వైనం

సమాధానం చెప్పేవారెవరు...?

## చుట్టపు చూపునకు వెళితే భార్య ముందే భర్తపై దాడి

3లో...

# వైరాలో మదన్‌లాల్ విస్తృత పర్యటన







***వైరా,అక్టోబర్17,ప్రభాతవార్త:***

వైరా మండలంలో, మున్సిపాలిటీ పరిధిలోని వివిధ వార్డుల్లో సోమవారం మాజీ శాసనసభ్యులు బానోతు మదన్‌లాల్ పర్యటించారు. పలువురిని బానోతు మదన్‌లాల్ పరామర్శించారు. 12వ వార్డులో మిట్టపల్లి నాగేశ్వరరావును, పొడపాటి నాగేశ్వరరావును, 13వ వార్డులో షేక్ సోందు సాహెబ్‌ను పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. మూడో వార్డులో ఇటీవల గుండెపోటుతో మరణించిన వేముల రాంబాబు కుటుంబ సభ్యులను పరామర్శించారు. అదే వార్డులో 12వ వార్డు కౌనినసలర్ వనమా విశ్వేశ్వరరావు జ్వరంతో బాధపడుతున్న విషయం తెలుసుకొని ఇంటికెళ్లి వనమా విశ్వేశ్వరరావుని పరామర్శించి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. ముసలిమడుగు గ్రామంలో నర్వనేని మల్లేశ్వరి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కొత్తా వెంకటేశ్వరరావు, మేదరమెట్ల శ్రీనివాసరావు, దొంతబోయిన గోపి, పమ్మి సైదులు, పాముల వెంకటేశ్వర్లు, వజినేపల్లి చక్రవర్తి, రంగా సత్యనారాయణ, మాదినేని దుర్గాప్రసాద్, మిట్టపల్లి శివనారాయణ, మిట్టపల్లి వెంకటరమణ, మిట్టపల్లి సత్యం, మిట్టపల్లి నర్సింహారావు, బాబు, దొంతెబోయిన గోపి, మడుపల్లి కృష్ణ, నల్లగొండ నాని, కారుకొండ బోస్, తోటకూర వీరబాబు, మూల దుర్గాప్రసాద్, నల్లమోతు లక్ష్మీనారాయణ, వల్లెపు రాము, బత్తుల వెంకటేష్, కొమ్ము సైదులు, ముదిగొండ పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## ముచ్చర్లలో వర్షపు నీరు నిల్వ ఉండకుండా సైడు కాల్వలు ఏర్పాటు

***కామేపల్లి, అక్టోబర్ 17 ప్రభాతవార్త:***

కామేపల్లి మండలం ముచ్చర్ల గ్రామ పంచాయితీలో సర్పంచ్ జాయ్ లూసీ ఆధ్వర్యంలో నీరు నిల్వ ఉండకుండా సైడ్ కాల్వలను సోమవారం తీయించారు. పరిసరాల పరిశుభ్రత ను ప్రతి ఒక్కరు పాటించాలని, స్వచ్ఛ హరిత, ఆదర్శ, అభివృద్ధి పంచాయితీగా తీర్చిదిద్దేందుకు తాము చేస్తున్న కృషికి ప్రతి ఒక్కరూ సహకరించాలని ఈ సందర్భంగా సర్పంచ్ జాయ్ లూసీ కోరారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి బి. రవికుమార్, పంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.



# చుట్టపు చూపుకు వెళితే భార్య ముందే భర్తపై దాడి

## -మనస్థాపంతో పురుగు మందు తాగి భర్త మృతి- ఫిర్యాదు చేసిన పట్టించుకోని పోలీసులు

***తిరుమలాయపాలెం, , ప్రభాతవార్త :***

చుట్టపు చూపుకి వెళితే భార్య ఎదుటే భర్తపై దాడి చేసిన సంఘటనలో మనస్థాపంతో భర్త పురుగుమందు తాగి మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని పిండిప్రోలు గ్రామంలో చోటుచేసుకుంది. భార్య వివరాలు ప్రకారం.....పిండిప్రోలు గ్రామానికి చెందిన ఐతనబోయిన వీరన్న (35) తిరుమాలయపాలెం మండలంలోని పాతర్లపాడు గ్రామానికి చెందిన నాగేంద్రతో గత కొంతకాలం క్రితం వివాహం జరగగా దంపతులు ఎంతో అన్యోన్యంగా ఉండటంతో వారికి కూతురు లావణ్య కలదు. ఈ క్రమంలో దసరా పండుగ ముందు నాగేంద్ర తమ్ముడికి అనారోగ్యంగా ఉండటంతో ఆయన్ని చూసేందుకు పాతర్లపాడు వెళ్ళగా అక్కడ నాగేంద్ర బాబాయ్ అయిన బోయిన లింగయ్య కుటుంబ సభ్యులు వీరన్నతో ఘర్షణ జరగగా వీరన్నపై కోప



వృద్ధుడైన తమ కు టుంబ సభ్యులు దాడి చేయగా మనస్థాపంతో వీరనన పురుగు మందు సేవించడంతో ఖమ్మం లోని ప్రభుత్వ ఆస్ప త్రిలో సుమారు వారం రోజు లుగా చికిత్స పొందుతూ సోమవారం మధ్యాహ్నం మృత్యుంజయుడు నా భర్త మృతికి మా బాబాయి వాళ్ళే కారణమని వీరన్న భార్య నాగేంద్ర ఆరోపిస్తుంది. ఈ క్రమంలో భర్త మందు సేవించిన రోజునే భార్య నాగేంద్ర స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు ఆమె తెలిపింది. కానీ పోలీసులు ఏలాంటి సమాచారం మాకు లేదని తెలపడంతో సోమవారం మృతి చెందిన వీరన్న మృతదేహానికి శవ పరీక్షలు నిర్వహించకపోవడం గమనార్హం. వీరన్న ముదిరాజ్ సామాజిక వర్గంలో పుట్టిన అందరితో కలుపుగోలుగా ఉండే వ్యక్తి. అలాంటి వ్యక్తి పురుగు మంది తాగి మృతి చెందటం గ్రామంలోని పలువురిని కంటితడి పెట్టించింది.

## మునుగోడులో ఎమ్మెల్యే రాజయ్య ప్రచారం



***ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :***

మునుగోడు నియోజకవర్గంలోని మ ర్రిగూడ మండలం రామాపురం గ్రామంలో టీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గెలుపుకోసం స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య సర్పంచ్‌ల ఫోరం జిల్లా అధ్యక్షులు పోకల శివకుమార్‌తో కలిసి సోమవారం ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే అభ్యర్థి ప్రభాకర్‌రెడ్డి గెలువుకోసం భారీ ర్యాలీతో డప్పుకళాకారులు, బతుకమ్మలతో ఊరేగింపుతో ప్రచారం చేశారు.

## ఉరి వేసుకొని లారీ డ్రైవర్ ఆత్మహత్య

***ఖమ్మం రూరల్, అక్టోబర్ 17 ప్రభాతవార్త:***

మండల పరిధిలోని గొల్లగూడెం గ్రామ సమీపంల ఓ ప్రైవేట్ ఫైనాన్స్ గోదాం దగ్గర మెయిన్ రోడ్డు పక్కన ఏపీ20టిఏ1545 లారీని డ్రైవర్ పక్కకు ఆపి అంగోత్ శంకర్ (44) వ్యక్తి ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన సోమవారం చోటుచేసుకుంది. విషయం తెలుసుకున్న ఎస్ఐ వెంకటకృష్ణ సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఖమ్మం ప్రభుత్వ హాస్పిటల్ మార్చురీకి తరించారు. మృతుడిది సూర్యాపేట జిల్లా మేతే మండలం రామాపురం గ్రామానికి చెందిన వ్యక్తిగా గుర్తించారు.



# నేరాలు-దారుణాలు

## గోవింద్రాలలో రేషన్ దుకాణం సీజ్



***కామేపల్లి, అక్టోబర్ 17 ప్రభాతవార్త:***

కామేపల్లి మండలం గోవింద్రాలలో 1 దుకాణాన్ని స్థానిక ప్రజల ఫిర్యాదు మేరకు సివిల్ సప్లై అధికారులు ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. కాగా రేషన్ బియ్యయం నిల్వల్లో తేడా ఉండటాన్ని అధికారులు గుర్తించారు. అదే విధంగా దుకాణంలో ఉన్న పలు రికార్డులను పరిశీలించారు. అనంతరం దుకాణాన్ని సీజ్ చేయడం జరిగిందని సివిల్ సప్లై అధికారులు తెలిపారు. షాపును సివిల్ సప్లై అధికారులు సీజ్ చేసిన్నట్లు తాహశీల్ధార్ జి. కృష్ణ సోమవారం తెలిపారు.

## ఏఐసీసీ అధ్యక్ష ఎన్నికల్లో ఓటు వేస్తున్న వీరభద్రం

***కామేపల్లి, అక్టోబర్ 17 ప్రభాతవార్త:***



ఏఐసీసీ అధ్యక్ష ఎన్నికల సందర్భంగా హైదరాబాద్ గాంధీ భవన్‌లో ఏర్పాటు చేసిన పోలింగ్ బూత్‌లో ఓటు హక్కును కామేపల్లి మండలం తాళ్ళగూడెం గ్రామానికి చెందిన ఖమ్మం నియోజకవర్గ పీసీసీ డెలిగెట్, ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం సోమవారం వినియోగించుకున్నారు. భారత దేశంలో అతి పెద్ద ప్రజాస్వామ్య పార్టీ అయిన కాంగ్రెస్ ఐ పార్టీ జాతీయ అధ్యక్షుడిని ఎన్నుకునే అవకాశం కలిగించిన కాంగ్రెస్ పార్టీ పెద్దలకు పేరు పేరునా పుచ్చకాయల వీరభద్రం కృతజ్ఞతలు తెలిపారు. కాగా ఏఐసీసీ అధ్యక్ష ఎన్నికల్లో ఓటు హక్కును పుచ్చకాయల వీరభద్రం వినియోగించుకోవడం పట్ల తాళ్లగూడెం ఎంపిటిసి సభ్యులు నల్లమోతు లక్ష్మయ్య, సర్పంచ్ లాకవత్ సనీత, పంచాయతీ పాలకవర్గ సభ్యులు నల్లమోతు వెంకటనర్స య్య, రవి, గ్రామ కాంగ్రెస్ హర్షం వ్యక్తం చేసింది.

## పరిసరాల పరిశుభ్రతను ప్రతి ఒక్కరూ పాటించాలి



***కామేపల్లి, అక్టోబర్ 17 ప్రభాతవార్త:***

పరిసరాల పరిశుభ్రతను ప్రతి ఒక్కరు పాటించాలని కామేపల్లి గ్రామ పంచాయితీ సర్పంచ్ అజ్మీరా రాందాస్‌నాయక్ సోమవారం పిలుపునిచ్చారు. పంచాయితీ పరిధిలోని గ్రామాల్లో ప్లాస్టిక్, చెత్త, చెదారం తొలగించి డ్రైనేజీలు శుభ్రం చేసిన్నట్లు తెలిపారు. అదే విధంగా ప్రధాన రహదారి వెంబడి కలుపు మొక్కల నివారణకు చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. అట్టి కార్యక్రమాలను పంచాయితీ కార్యదర్శి పెంద్ర అనిల్‌కుమార్ పర్యవేక్షించారు.






# కమనీయం..రమణీయం..రామయ్య కళ్యాణం



**భద్రాచలంకల్చరల్ ప్రభాతవార్త :**

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో భద్రాద్రి రామయ్య కళ్యాణం కన్నులపండువగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నది నుండి జలాలను మేలతాళాలు, మంగళవాయిద్యాలు, వేదమంత్రాల నడుమ ప్రధాన ఆలయానికి తీసుకున వచ్చి స్వామి వారి మూలవరులకు అభిషేకం నిర్వహించారు. ప్రత్యేక పూజలు అనంతరం స్వామివారి కళ్యాణ మూర్తులను బేడా మండపానికి భక్తుల జయజయ ధ్వానాల నడుమ తీసుకుని వచ్చారు. ముందుగా భద్రాద్రి దివ్యక్షేత్ర మహత్యాన్ని భక్తులకు అర్చక స్వాములు తెలిపిన అనంతరం కళ్యాణ తంతు ప్రారంభించారు. ఈ సందర్భంగా తొలుత విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవాచన జరిపి కళ్యాణ తంతును కన్నుల పండువగా నిర్వహించారు. అనేక మంది దంపతులు ఈ కళ్యాణంలో పాల్గొని తరించారు. కళ్యాణం అనంతరం భక్తులకు స్వామి వారి నూతన వస్త్రాలు, అక్షతలు, ప్రసాదం వితరణగావించారు.

## నేడు సీతానగరంలో నేత్రవైద్యశిభిరం

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**

మండల పరిధిలోని పర్ణశాల గ్రామపంచాయతీలో ఉన్న సీతానగరం గ్రామం వద్ద మంగళవారం ఇండియన్ ఐ కేర్ సెంటర్ ఆధ్వర్యంలో మెగా కంటి వైద్యశిభిరాన్ని నిర్వహిస్తున్నట్లు నిర్వహకులు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. పర్ణశాల గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న ప్రజలకు కంటి వైద్యనిపుణులు ఎస్.అరవింద్‌చే కంటి పరీక్షలు నిర్వహిస్తున్నట్లు ఈ కంటి వైద్యశిభిరాన్ని ప్రజలు వినియోగించుకోవాలని వారు తెలిపారు.

## పర్ణశాలలో ఘనంగా స్వామి వారి పునర్వసు కళ్యాణం

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**



మండల పరిధిలోని ప్రముఖ పుణ్యక్షేత్రం పర్ణశాలలో శ్రీసీతారామ చంద్రస్వామి వారి పునర్వసు కళ్యాణం సోమవారం వైభవంగా నిర్వహించారు. ప్రతి నెల స్వామి వారి నక్షత్రమైన పునర్వసు నక్షత్రం రోజున శ్రీసీతారామచంద్రస్వామి వారికి పర్ణశాలలో కళ్యాణం నిర్వహిస్తుంటారు. కళ్యాణోత్సవంలో భాగంగా విశ్వక్సేనపూజ, పుణ్యాహవచనం, రక్షాబంధనం, యజ్ఞోపవీత యోత్రధారణ, స్వామి వారి, అమ్మవారి ప్రవరలు, మంగళాష్టకాలు, మహాసంకల్పం, మాంగళ్యపూజ, మాంగళ్యధారణ, మంత్రపుష్పం తదితర కార్యక్రమాలను వేదపండితులు శాస్త్రయుక్తంగా నిర్వహించారు. ఈ కళ్యాణంలో పర్ణశాల గ్రామానికి చెందిన కంఠం శ్రీనివాస్ దంపతులు, రామిరెడ్డి దంపతులతో పాటు పర్ణశాలకు విచ్చేసిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. వేదపండితులు కిరణ్‌కుమారాచార్యులు, నర్సింహా చార్యులు, ఆలయ ఇంచార్జ్, ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

## ఆహార కొరతను అరికట్టాలి

### -జనవిజ్ఞాన వేదిక జిల్లా ఉపాధ్యక్షులు

**బూర్గంపహాడ్ ప్రభాతవార్త:**

ఆహారం ప్రాణాధారం-జీవనం సాగించాలంటే ప్రతిజీవి కల్తీలేని ఆహారాన్ని తీసుకోవాలని, ఆహారభద్రత చట్టం ప్రకారం ప్రభుత్వాలు నిరుపేదలకు విద్యార్థులకు పోషక విలువలు గల ఆహారాన్ని అందించాలని, దేశంలో ఆహార కొరత లేకుండా చూడడం ప్రభుత్వ బాధ్యత అని జనవిజ్ఞాన వేదిక జిల్లా ఉపాధ్యక్షులు తిరుపతిరావు అన్నారు. సోమవారం ప్రపంచ ఆహార దినోత్సవం సందర్భంగా బూర్గంపహాడ్ మండలంలోని లక్ష్మిపురం ప్రాథమికోన్నత పాఠశాలలో హెడ్మిస్ట్రెస్ మంజుల అధ్యక్షతన, జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జెవివి మండల సెక్రటరీ కామేశ్వరరావు, ఉపాధ్యాయులు కె.ఆదినారాయణ మాట్లాడుతూ.. పాఠశాలల్లో మిడ్డే మీల్సు, అంగన్వాడీలలో చిన్నారులకు, గర్భిణీలకు పోషకాహారాన్ని ప్రభుత్వము అందిస్తుందని, అందుకే ఆహారాన్ని వృధా చెయ్యొద్దని, విద్యార్థులకు సూచనలిచ్చారు. ఈ సందర్భంగా విద్యార్థులకు చిత్రలేఖనం పోటీలు నిర్వహించి బహుమతులు ప్రదానం చేశారు.




## పూసుగుప్ప గ్రామాన్ని సందర్శించిన జిల్లా సహాయ మలేరియా అధికారి

**చర్ల, ప్రభాతవార్త :**



చర్ల మండలంలోని మారుమూల గిరిజన గ్రామమైన పూసుగుప్ప గ్రామాన్ని సోమవారం జిల్లా సహాయ మలేరియా అధికారి గొంది వెంకటేశ్వర్లు సందర్శించి పలు సలహాలు, సూచనలు చేశారు. ఇటీవల పూసుగుప్ప గ్రామాలలో 10వ తరగతి చదువుతునన బాలిక గుండి అశ్విని (16) సాధారణ వ్యాధి (జ్వరం)తో మరణించింది. దీంతో అప్రమత్తమైన అధికారులు గ్రామంలో వైద్యచికిత్స కేంద్రంను ఏర్పాటు చేసి ప్రతి ఇంటిలోని జ్వరపీడితులను గుర్తించి, ఇతర వ్యాధులకు చికిత్స నిర్వహించారు. మొత్తం ఓపీ -16, రక్తపూతలు 5 సేకరించడం, అదేవిదంగా ప్రతి ఇంటి పరసరాలలో నీటి నిల్వలు గుర్తించి పారదోయడం జరిగింది. నీటి నిల్వలలో దోమల గుడ్లు పెట్టి అవి మనుషులను కుట్టడం వలన డెంగీ, మలేరియా వంటి విషజ్వరాలు వచ్చే ప్రమాదం ఉన్నదని అవగాహన కల్పించారు. ఇంటి పరసరాలలో నీటి నిల్వలు లేకుండా చేసుకోవడం, జ్వరం ఉన్న ప్రతి ఒక్కరు రక్తపూతలను తీయించుకొనుట, ఈ సీజన్‌లో కాచిచల్లార్చిన నీటిని త్రాగుట, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొనుట వంటి జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మలేరియా కో.ఆర్డినేటర్ పీ.క్రిష్ణయ్య, మలేరియా సాంకేతిక నిపుణులు రామకృష్ణ, పీహెచ్‌సీ హెల్త్ సూపర్‌వైజర్ ఎం.వీ.ఆర్.ప్రసాద్, హెచ్.వీ.పుష్పలత, హెచ్‌ఏ (ఎఫ్), సమ్మక్క, ఆశా లావణ్యలు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి క్రీడా పోటీలలో సత్తా చాటిన భద్రాద్రి బాలిక

**భద్రాచలం, ప్రభాతవార్త :**



భద్రాద్రికొత్తగూడెం జిల్లా స్థాయి అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పాల్వంచలో జిల్లా స్థాయి రన్నింగ్, అథ్లెటిక్స్ విభాగాలలో కంపిటీసన్ నిర్వహించారు. ఈ పోటీలలో భద్రాచలంకు చెందిన ఎస్కే అఫ్రీన్ అండర్ -14 షాట్‌ఫుట్ విభాగంలో గోల్డ్‌మెడల్ సాధించింది. అలాగే ఈ నెల 22,23 తారీఖులలో జరిగేటటువంటి రాష్ట్రస్థాయి కాంపిటీషన్‌కు ఎంపిక అయ్యింది. ఈ సందర్భంగా జిల్లా స్థాయి సెక్రటరి మహిధర్ అఫ్రీన్‌కు గోల్డ్‌మెడల్ బహూకరించారు. దీంతో కోచ్ గిరిప్రసాద్ ఆనందం వ్యక్తం చేశారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేసిన కాంగ్రెస్ నాయకులు

**భద్రాచలంటౌన్, ప్రభాతవార్త:**

భద్రాచల శాసనసభ్యులు పొదెం వీరయ్య ఆదేశానుసారం పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో సోమవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సరేళ్ళ నరేష్, భోగాల శ్రీవివాసరెడ్డి రూ.33వేలు విలువ గల చెక్కును వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ పట్టణ అధ్యక్షులు అరిఫ్, సరేళ్ళ వెంకటేష్, ఎస్‌సీ సెల్ అధ్యక్షులు రాచమల్ల రాము, నిట్ట రాజు, కారుమంచి సతీష్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## గోదావరి వరద ముంపు బాదితులకు సీఎం కేసిఆర్ ఇచ్చిన హామీ నిలబెట్టుకోవాలి

### -సీపీఐ(ఎం.ఎల్)న్యూడెమోక్రసీ డివిజన్ కార్యదర్శి మోరా రవి

**సారపాక, ప్రభాతవార్త :**

గత మూడు నెలల కిందట గోదావరి ముంపుకు గురైనటువంటి ప్రజలకు ముఖ్యమంత్రి కేసిఆర్ ఇచ్చిన హామీ మేరకు మెట్ట ప్రాంతంలో ఇళ్ళ నిర్మాణం చేపట్టి హామీని నిలబెట్టుకోవాలని సీపీఐ(ఎం.ఎల్) న్యూడెమోక్రసీ భద్రాచలం డివిజన్ కార్యదర్శి మోరా రవి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం బూర్గంపహాడ్ మండలం సారపాకలో ఐఎఫ్‌టీయూ మణుగూరు ఏరియా కమిటి కార్యదర్శి గౌని నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన గోదావరి వరద బాధితుల జనరల్ బాడీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ .. గోదావరి వరదలకు వివిధ కాలనీల్లో నివాసాలు మొత్తం నిండా మునిగిపోయి, సామాన్లు కొట్టుకుపోయి తీవ్ర నష్టం జరిగి ప్రజలు కట్టుబట్టలతో బయటపడి నిరాశ్రయులుగా మిగిలిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్య పరిష్కారంకై బ్గూంపహాడ్ మండలంలో ప్రజలు రాజకీయాలకు అతీతంగా గత 65 రోజులుగా నిరాహార దీక్ష చేస్తున్నా కనీసం అధికారులు కానీ, ప్రజాప్రతినిధులు కానీ పట్టించుకోకపోవేడం వరద బాదితుల పట్ల నిర్లక్ష్యానికి పరాకాష్ట అని అన్నారు. తక్షణమే ప్రభుత్వం స్పందించిన బూర్గంపహాడ్ మండల గోదావరి ముంపు ప్రాంత ప్రజల సమస్యలను పరిష్కరించి ముఖ్యమంత్రి ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని, గోదావరి ముంపు బాధితులకు న్యాయం చేయాలని, లేని పక్షంలో పార్టీ ఆధ్వర్యంలో సమస్య పరిష్కారం కోసం ఆందోళన ఉధృతం చేయాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా నాయకులు కుంజా కృష్ణ, ఐఎఫ్‌టీయూ మణుగూరు ఏరియా కమిటీ నాయకులు వై.ఎస్.రెడ్డి, పీడీఎస్‌యూ జిల్లా నాయకులు రామకృష్ణ, దుర్గారావు, రాములు, రవి, ఆర్.లక్ష్మీ, అనంతలక్ష్మి, వహీద్‌పాషా, రఫీ, మురళి, వర్మ, రమాదేవీ, జ్యోతి, ముంతాజ్, మీనాక్షి తదితరులు పాల్గొన్నారు.



# తపాల శాఖలో తక్కువ ప్రీమియం.. ఎక్కువ బీమాసౌకర్యం



***జనగామ టౌన్, అక్టోబరు 17, ప్రభాతవార్త:***
తపాలశాఖలో రూ.399లకే రూ.10లక్షల ప్రమాద బీమా సౌకర్యం కల్పిస్తున్నట్లు జనగామ పోస్టల్ అసిస్టెంట్ సూపరింటెండెంట్ మూల రమాదేవి తెలిపారు. జనగామ హెడ్‌పోస్టాఫీస్ కార్యాలయంలో సోమవారం అవగాహన సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ తపాల శాఖ పోస్ట్ పేమెంట్ బ్యాంక్ ద్వారా నిర్వహిస్తున్న ఈ ప్రమాద బీమా పాలసీ ద్వారా తక్కువ ప్రీమియంతోనే ఎక్కువ బీమా సౌకర్యం కల్పిస్తున్నట్లు వెల్లడించారు. ప్రతీ ఒక్కరు అతి తక్కువ ప్రీమియానికే రూ.10లక్షల ప్రమాద బీమా సౌకర్యాన్ని పొంది తమ కుటుంబానికి రక్షణగా నిలు వాలన్నారు. 18సంవత్సరాలు నుంచి 65సంవత్సరాల వయసు గల వారు ఈ పాలసీకి అర్హులు అన్నారు. ప్రమాదవశాత్తు మరణిస్తే 10లక్షలు, ప్రమాదవశాత్తు శాశ్వత వైకల్యం సంభవిస్తే రూ.10లక్షలు, ప్రమాదవశాత్తు పక్షవాతం కవరేజి పదిలక్షల బీమా వర్తించనున్నట్లు తెలిపారు. ప్రమాదాలకు గురైనప్పుడు ఇన్‌పేషెంట్ వైద్యఖర్చులు రూ.60వేలు లేదా వాస్తవ క్లెయిమ్ ఏది తక్కువ అయితే అది ప్రమాదాలకు గురైనప్పుడు ఔట్‌పేషెంట్ వైద్యఖర్చులు 30వేల వరకు ఏది వాస్తవ క్లెయిమ్ ఏది తక్కువ అయితే అది లభించనుందన్నారు. విద్యా ప్రయోజనం గరిష్టంగా అర్హత ఉన్న ఇద్దరు పిల్లలకు ఒకలక్ష రూపాయలు లేదా అసలు ఖర్చు ఏది తక్కువ అయితే అది వర్తిసు ందని ఈసందర్భంగా తెలియచేశారు.

## కాంగ్రెస్‌పార్టీ అధికార ప్రతినిధిగా జీడికంటి

***రఘునాథపల్లి,అక్టోబరు 17, ప్రభాతవార్త:***



కాంగ్రెస్‌పార్టీ రఘునాథపల్లి మండల అధికార ప్రతినిధిగా జీడికంటి రాజు నియామకం అయ్యారు. రఘునాథపల్లి మండలంలోని ఖిలాషాపురం గ్రామానికి కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు జీడికంటి రాజును మండల అధికార ప్రతినిధిగా నియమించారు. ఈసం దర్భంగా రాజు మాట్లాడుతూ తనపై నమ్మకంతో కాంగ్రెస్‌పార్టీ మండల అధికార ప్రతినిధిగా నియమించినందుకు కాంగ్రెస్‌పార్టీ క్షేత్రస్థాయిలో అభివృద్ధి చేయడానికి తనవంతు కృషి చేస్తానని అన్నారు. తన నియామకానికి సహకరించిన స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి పీసీసీ సభ్యురాలు సింగపురం ఇందిర పీసీసీ సభ్యులు లింగాల జగదీష్‌చందర్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గాదె రమేష్, మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు కోళ్లరవిగౌడ్, ఎంపీపీ మేకల వరలక్ష్మీ, నరేందర్, మండల ప్రధాన కార్యదర్శి కావటి భాస్కర్‌యాదవ్, ముప్పిడి శ్రీధర్, అల్లిబిల్లి కృష్ణ, గుగులోతు కొమురెల్లి, అంజిరెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు.

## చదువులకు ఎంపీపీ ఆర్థికసాయం



***స్టేషన్‌ఘన్‌పూర్, అక్టోబరు 17, ప్రభాతవార్త:***
మండలంలోని తాటికొండ గ్రామానికిచెందిన మారపాక జ్యోతిక హైదరాబాద్‌లోని జెఎన్‌టీయులో బ్యాచులర్ ఆఫ్ ఫైన్ ఆర్ట్స్ పూర్తిచేసుకుని మాస్టర్ ఆఫ్ ఫైన్ ఆర్ట్స్ చదువుకోవడం కోసం కోల్‌కత్తాలోని విశ్వభారతి సెంట్రల్ యూనివర్శిటీలో ర్యాంక్ సాధించడం జరిగింది. కాగా, పై చదువుల నిమిత్తం ఆర్థిక స్థోమత లేకపోవడంతో జ్యోతి స్టేషన్‌ఘన్‌పూర్ వైస్ ఎంపీపీ చల్లసుధీర్‌రెడ్డిని కలిసి తన పరిస్థితిని వివరించడం జరిగింది. విద్యార్థిని ఆర్థిక ఇబ్బంది గమనించి వెంటనే స్పందించిన వైస్‌ఎంపీపీ సదరు విద్యార్థినికి సోమవారం రూ.10వేలు ఆర్థికసాయం అందచేశారు. ఇలాగే పై చదువులు చదివి ఉన్నతస్థాయికి చేరుకుని తల్లిదండ్రులకు గ్రామానికి మంచిపేరు తీసుకరావాలని వైస్‌ఎంపీపీ విద్యార్థినికి సూచించారు.

## ఓటు హక్కును వినియోగించుకున్న సింగపురం ఇందిర

***స్టేషన్‌ఘన్‌పూర్, అక్టోబరు 17, ప్రభాతవార్త:***



గాంధీ . భవన్‌లో సోమవారం అఖిలభారత కాంగ్రెస్ కమిటీ అధ్యక్ష పదవి ఎన్ని కలు జరిగా యి. ఈసం దర్భంగా కాంగ్రెస్‌పార్టీ స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి, కాంటెస్టెడ్ ఎమ్మెల్యే, టీపీసీసీ సభ్యు రాలు సింగపురం ఇందిర తన ఓటు హక్కును వినియో గించుకున్నారు.

# ప్రధానమంత్రి కిసాన్ సమృద్ధి కేంద్రం ప్రారంభం



***లింగాలఘణపురం, అక్టోబరు 17, ప్రభాతవార్త:***
ప్రధానమంత్రి నరేంద్రమోడీ దేశవ్యాప్తంగా ప్రధానమంత్రి కిసాన్ సమృద్ధి కేంద్రాలను ప్రారంభించారు. ఇందులో భాగంగా కోరమాండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ జనగామ జిల్లా పటేల్‌గూడెంలో ప్రధానమంత్రి కిసాన్ కేంద్రాల ప్రారంభోత్సవానికి జిల్లా వ్యవసాయ అధికారి వినోద్‌కుమార్, కంపెనీ సీనియర్ జోనల్ మేనేజర్ సజన్‌కుమార్, జిల్లా మేనేజర్ శ్రీధర్‌రెడ్డితో కలిసి నిర్వహించారు. ఈసందర్భంగా కంపెనీ సీనియర్ జోనల్ మేనేజర్ సజన్ కుమార్ మాట్లాడుతూ రైతులు ఈ ప్రధానమంత్రి కిసాన్ సమృద్ధి కేంద్రాలలో కోరమాండల్ బృంం మద్దతుతో సరైన సమయంలో భూసార పరీక్ష, సరైన ఎరువుల దరఖాస్తు, సరైన మోతాదుల సౌకర్యాన్ని పొందు తారని, మంచి నాణ్యమైన ఎరువులు, విత్తనాలు, వ్యవసాయ పరికరాల సహాయంతో మంచి వ్యవసాయ పద్ధతులను ఎక్కడ కొనుగోలు చేయాలో కోరమాండల్ బృందం రైతులకు సలహా ఇస్తుంది. రైతులకు సహాయం చేస్తున్న ప్రభుత్వం పథకాల సమాచారం కూడా రైతులకు అందుతుంది. ఈ ప్రధానమంత్రి కిసాన్ సమృద్ధి కేంద్రంలు రిటైలర్లు అండ్ రైతుల సామర్థ్య పెంపు శిక్షణ కార్యక్రమాల కోసం కేవీకెలు, ఎఆర్ఎస్‌ల నుంచి వ్యవసాయ శాస్త్రవేత్తలను ఆహ్వానిస్తాయి. ఈ కార్యక్రమంలో ఎంఏవో వెంకటేశ్వర్లు, ఏఈవో శ్రీనివాస్, స్థానిక డీలర్లు శ్రీధర్, కంపెనీ వ్యవసాయశాస్త్రవేత్త వెంకన్న, రైతులు పాల్గొన్నారు.

# ఇప్పగూడెం జీపీలో ఇన్‌చార్జి ఎంపీడీవో విచారణ

***స్టేషన్‌ఘన్‌పూర్, అక్టోబరు 17, ప్రభాతవార్త:***
మండలంలోని ఇప్పగూడెం గ్రామ ఇన్‌చార్జి సర్పంచ్ గ్రామ పంచాయతీ నిధుల దుర్వినియోగం చేశాడని అదేవిధంగా సద్దుల బతుకమ్మ పండుగ రోజున ఉద్దేశ పూర్వకంగా కరెంటు తీయించాడని ఆరోపిస్తూ విచారణ జరిపించి ఇన్‌చార్జి సర్పంచ్‌పై తగు చర్యలు తీసుకోవాలని స్థానిక ఎంపీటీసీ, వార్డుసభ్యులు ఇటీవల జనగామ కలెక్టర్‌కు ఫిర్యాదుచేశారు. ఈసందర్భంగా కలెక్టర్ ఆదేశాల మేరకు స్టేషన్‌ఘన్‌పూర్ మండల ఇన్‌చార్జి ఎంపీడీవో కృష్ణ సోమవారం ఇప్పగూడెం గ్రామపంచాయతీ కార్యాలయంలో విద్యుత్ అధికారుల, ఇన్‌చార్జి సర్పంచ్, ఉపసర్పంచ్, ఎంపీటీసీ, వార్డుసభ్యుల వాగ్మూలాలు తీసుకున్నారు. అనంతరం ఎంపీడీవో కృష్ణ మాట్లాడుతూ తీసుకున్న వాంగ్మూలాల ప్రకారం విచారణ చేయడం జరుగుతుందన్నారు. విచారణ చేసిన తరువాత నివేదికను కలెక్టర్‌కు అందచేయడం జరుగు తుందన్నారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి సర్పంచ్‌జక్కుల పరుశరాములు, ఉపసర్పంచ్ పోకల లక్ష్మీనర్సయ్య, ఎంపీటీసీ గండి విజయలక్ష్మీ, కోఆప్షన్ సభ్యుడు మహబూబ్‌పాషా, పంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్, వార్డుసభ్యులు,



లైన్ ఇన్‌స్పెక్టర్ కొమురయ్య, లైన్‌మెన్ సాయిబాబా, పాల్గొన్నారు.

# సమస్యలు పరిష్కరించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం

***లింగాలఘణపురం, అక్టోబరు 17, ప్రభాతవార్త:***
సమస్యలు పరిష్కరించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని, అనేక దశాబ్దాలుగా పేదల బతుకులు మార్చడంలో ప్రభుత్వాలు కావాలనే మోసం చేస్తూ వస్తున్నాయని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఏదునూరి వెంకట్రాజం, అంధ్యక్షులు సింగారపు రమేష్ అన్నారు. సోమవారం లింగాలఘణపురం మండలంలో మహాసభ స్థానిక కల్లుగీత కార్మిక కమ్యునిటి హాల్‌లో సందేశంకరయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈసమావేశంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న వెంకట్రాజం, సింగారపు రమేష్ మాటా ్లడుతూ గ్రామీణ పేదల మౌలిక సమస్యలైన సాగుభూమి, విద్య,వైద్యం వంటి సమస్యలను తీర్చకుండా వారి బతుకులు మార్చలేమన్నారు. పాలకవర్గాలు కావాలనే మౌళిక సమస్యలు పరిష్కారం చేయవని ఆరోపించారు. కనీసం సంక్షేమ పథకాల వరకైనా అవి ఇచ్చిన హామీలనైనా నెరవేర్చుకోవడం కోసం ప్రయత్నం చేయట్లేదని విమర్శించారు. పేదలు సాధించుకున్న జాతీయ గ్రామీణ ఉపాధిహామీ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని, మండలంలో ఉన్న ప్రభుత్వ భూములు అన్నింటిని



వెలికి తీసి పేదలకు ఇండ్ల స్థలాలుగా సాగుభూములుగా ఇవ్వాలని ఈసందర్భంగా మహాసభ తీర్మానం చేసింది. ఈ తీర్మానాల అమలుకోసం రాబోయే రోజుల్లో పోరాటాలు చేయడానికి కార్యాచరణ రూపొందిం చిందన్నారు. కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి బొట్ల శేఖర్, అధ్యక్షులు తోటి దేవదానం, రైతుసంఘం మండల అధ్యక్షులు బొడ్డు కరుణాకర్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.




# పెద్దమ్మతల్లి ఆలయ కమిటీని ఆదివాసీలతోనే ఏర్పాటు చేయాలి



పాల్వంచ, అక్టోబర్ 17 - ప్రభాతవార్త: మండలంలోని జగన్నాథపురం - కేశవాపురం పరిధిలోని పెద్దమ్మతల్లి ఆలయం 5వ షెడ్యూల్ ప్రాంతంలో ఉన్నందున పెసా చట్టం ప్రకారం ఆదివాసీలతోనే గుడి చైర్మన్, ధర్మకర్తలు, కమిటీ మెంబర్లను నియమించాలని గిరిజన సేవక్ సంఘ్ జాతీయ ఆదివాసీ సంరక్షణ సమితి రాష్ట్ర కన్వీనర్ బాడిశ బిక్షందొర కోరారు. సోమవారం జిల్లా కలెక్టర్‌ను కలిసి వినతి పత్రాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో ఆరెం ప్రశాంత్, కుర్సం రమేష్, ఊకె ముక్తేశ్వరరావు, శెట్టిపల్లి దొర తదితరులు పాల్గొన్నారు.

## శిదిలావస్థలో ఉన్న ప్రాథమిక పాఠశాలకు మరమ్మతులు చేయించాలి

కొత్తగూడెం టౌన్, అక్టోబర్ 17 - ప్రభాతవార్త:



జిల్లాలోని అశ్వారావుపేట నియోజకవర్గం అశ్వారావుపేట మండలంలోని పేటమాలపల్లి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల శిథిలావస్థలో ఉందని, దీని వల్ల విద్యార్థులు చదువుకోవడానికి ఇబ్బందులు పడుతున్నారని మాలమహానాడు జిల్లా అధ్యక్షుడు పూల రవీందర్ అన్నారు. సోమవారం కలెక్టర్‌ను కలిసి వినతి పత్రాన్ని అందించారు. దళితుల పిల్లలు ఈ పాఠశాలలో విద్యనభ్యసిస్తున్నారని, దళితుల రక్షణ కోసం ప్రభుత్వం పాటుపడుతుందని, తక్షణమే పేటమాలపల్లిలో నూతన ప్రభుత్వ పాఠశాలను నిర్మించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పగిడిపల్లి శ్రీకాంత్, వాడపల్లి రమేష్, గంధం కల్పన, కుంచే లావణ్య, రాణి తదితరులు పాల్గొన్నారు.

## కేవీకే ఆధ్వర్యంలో పీఎం కిసాన్ సమ్మాన్ సమ్మేళన్

సుజాతనగర్, అక్టోబర్ 17 - ప్రభాతవార్త:



మండలంలోని సుజాతనగర్ రైతువేదికలో కృషి విజ్ఞాన కేంద్రం కొత్తగూడెం ఆధ్వర్యంలో పీఎం కిసాన్ సమ్మాన్ సమ్మేళన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధాని మోడీ రైతులను ఉద్దేశించి మాట్లాడిన వీడియో కాన్ఫరెన్స్‌ను టెలికాస్ట్ చేశారు. 12వ విడత పీఎం కిసాన్ విడుదల గురించి రైతులకు సవివరంగా తెలిపారు. కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి నరేంద్రసింగ్ తోమర్‌తో కలిసి పలు విషయాలను వివరించారు. కేవీకే కో ఆర్డినేటర్ లక్ష్మీనారాయణమ్మ, కేవీకే శాస్త్రవేత్తలు విశ్వతేజ్, వ్యవసాయ కళాశాల విద్యార్థులు, రైతులు పాల్గొన్నారు.

## సేంద్రీయ వ్యవసాయంతో పంటకు బలం

ములకలపల్లి, అక్టోబర్ 17 ప్రభాతవార్త : సేంద్రీయ వ్యవసాయం, నూతన పద్ధతులతో పంటకు బలం చేకూరుతుందని, తద్వారా అధిక దిగుబడులు సాధించవచ్చని ఏఈవో రమేష్, రజనీకాంత్, కార్తీకలు అవగాహన కల్పించారు. సోమవారం ములకలపల్లి గుడ్‌షెపర్డ్ కాన్వెంట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహిళా రైతుసదస్సులో వారు మాట్లాడుతూ ఎరువుల వాడకాన్ని తగ్గించడం, నీటియాజమాన్య పద్ధతులు అవలంబించడం ద్వారా అధిక దిగుబడులు సాధించవచ్చన్నారు. సేంద్రీయ వ్యవసాయం ద్వారా పంట దిగుబడి వెల్లడంతో పాటు ఆరోగ్యవంతమైన పంట లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సిస్టర్లు నిర్మల, మహిళా రైతులు, సిబ్బంది పాల్గొన్నారు.



## మంచినీటి సమస్య పరిష్కరించాలని బిందెలతో ధర్నా

ములకలపల్లి, అక్టోబర్ 17 ప్రభాతవార్త :



మండల పరిధిలోని సీతారాంపురం పంచాయతీ సుబ్బనపల్లి గ్రామంలో గత వారం రోజులుగా మంచినీటి సౌకర్యం లేక గ్రామస్థుల ఆధ్వర్యంలో సుబ్బనపల్లి ప్రధాన రహదారిపై బిందెలతో ధర్నా నిర్వహించి ఆందోళన చేశారు. సందర్భంగా సీపీఎం మండల కమిటీ సభ్యులు ముదిగొండ రాంబాబు మాట్లాడుతూ తక్షణమే అధికారులు స్పందించి నీటి సమస్య పరిష్కరించాలని, లేనిపక్షంలో ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ సమస్య తెలుసుకున్న సర్పంచ్, కార్యదర్శితో పాటు ఎస్సై సురేష్ సంఘటనా స్థలానికి చేరుకుని అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు. ఈ కార్యక్రమంలో కోండ్రు భాస్కర్, మద్దెల వెంకటేశ్వర్లు, చంద్రం, కృష్ణ, నబీసాహెబ్, రాజేశ్వరరావు, పెద్ద వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## చేప పిల్లలు పంపిణీ

ములకలపల్లి, అక్టోబర్ 17 ప్రభాతవార్త :



ములకలపల్లి మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో సోమవారం మత్స్యశాఖ ఆధ్వర్యంలో మత్స్యకారులకు ఉచితంగా చేపపిల్లల పంపిణీ కార్యక్రమం చేపట్టగా వాటిని ఎంపీడీవో నాగేశ్వరరావు, ఎంపీటీసీ మెహరామణి, ఎంపీవో లక్ష్మయ్యల చేతులమీదుగా మత్స్యకారులకు అందజేశారు. ఈ సందర్భంగా మత్స్యశాఖ జిల్లా అధికారి వీరన్న మాట్లాడుతూ మత్స్యశాఖ ద్వారా ప్రభుత్వం మత్స్యకారులకు చేపపిల్లలను ఉచితంగా అందించడం జరుగుతుందని, వాటి ద్వారా మత్స్యకారులు మత్స్యసంపదను పెంపొందించుకుని ఆర్థికంగా బలం దాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు. మండలవ్యాప్తంగా 2,59,500 చేప పిల్లలను పంపిణీ చేయగా అందులో బొచ్చ రకం 90,825, రోహు 90, 825, బంగారుతీగ 77,850 ఉన్నట్లు తెలిపారు. మత్స్యశాఖ మండల ఇన్ చార్జ్ మంగరాజు, సిబ్బంది ప్రకాష్, రాంబాబు, సూర్య, ఆయా పంచాయతీల సర్పంచ్‌లు, కార్యదర్శులు, మత్స్యసొసైటీ సభ్యులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు చరవాణి వినియోగంపై వ్యాసరచన పోటీలు

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త : భద్రాచలం పట్టణంలోని త్రివేణి స్కూల్ నందు సోమవారం వ్యాసరచన పోటీలు చరవాణివినియోగంపై నిర్వహించారు. ఈ పోటీలలో ప్రథమ, ద్వితీయ, తృతీయ ర్యాంకులు కైవసం చేసుకున్న త్రివేణి విద్యార్థినిలు సెల్‌ఫోన్ వాడకంపై నుంచి చెడుల గురించి ఈనాడు వారు నిర్వహించినటువంటి ఎస్‌ఏ హ్యాండ్ రైటింగ్ కాంపిటీషన్‌లో 9వ తరగతి చదువుతున్న కె.సంజన ప్రథమ, 9వ తరగతి చదువుతున్న కే.డింపు అమృతవర్షిని ద్వితీయ, ఎనిమిదో తరగతి చదువుతున్న పి.వర్షిని తృతీయ ప్రశంసా పత్రాలు కైవసం చేసుకున్నారు. కాంపిటీషన్ గురించి స్కూల్ ప్రిన్సిపల్ జంగాల మంజుల మాట్లాడుతూ.. పిల్లలో ఉన్నటువంటి



సృజనాత్మకతను వెలికి తీసే విధంగా విద్యార్థినీ, విద్యార్థులకు ఈ విధమైన కాంపిటీటివ్ రైటింగ్ పెట్టడం వలన వారిలో ఉన్న ప్రతిభను కనబరుస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ కానుమిల్లి విమలాదేవి, అడ్మినిస్ట్రేష్ ఆఫీసర్ బాబురావు, అకాడమిక్ ఇంచార్జ్ నరేష్, క్యాంపస్ ఇంచార్జ్ సందీప్ రెడ్డి, విద్యార్థిని, విద్యార్థులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## నరేంద్రమోడీ చిత్రపటానికి క్షీరాభిషేకం

స్తంభాద్రి, అక్టోబర్ 17 ప్రభాతవార్త: ప్రధాని నరేంద్రమోడీ చిత్రపటానికి సోమవారం జీజేపీ జిల్లా కమిటీ సభ్యులు గల్లా సత్యనారాయణ ఆధ్వర్యంలో క్షీరాభిషేకం చేశారు. ప్రధాని సమ్మాన్ నిధి ద్వారా రైతుల ఖాతాలలో నగదు జమ 12వ విడత కింద రూ. 16వేల కోట్లు విడుదల చేసిన సందర్భాన్ని పురస్కరించుకొని ఆయనకు పాలాభిషేకం చేశారు. కేంద్ర ప్రభుత్వం రైతులకు ఈ పథకం కింద ఇప్పటి వరకు రూ.2.16 లక్షల కోట్లు విడుదల చేసిన సందర్భంగా రైతులు హర్షం వ్యక్తం చేస్తూ సబ్సిడీపై విత్తనాలను కూడా వర్తింప చేయాలని కోరారు. రైతుల ఖాతాలో రూ. 2వేల చొప్పున జమ కావడంతో బీజేపీ నాయకులు, కార్యకర్తలు సంబరాలు జరుపుకున్నారు. రాష్ట్ర, జిల్లా నాయకులు గెంటాల విద్యాసాగర్, జిల్లా కార్యదర్శి రుద్ర ప్రదీప్, నాయకులు అంజయ్య, శ్రీనివాస్, రవి రాథోడ్, ఉపేందర్‌గౌడ్,జ్వాల నరసింహారావు, మాధవరావు, మాధవ్, కోటేశ్వరరావు, రీజన్ ప్రతాప్, రజినిరెడ్డి, సుగుణ, శివ,శ్యామ్, రమేష్, రాంబాబు, శ్రీనివాస్, శివ తదితరులు పాల్గొన్నారు.



# వ్యాపార రంగంలో దినదినాభివృద్ధి చెందాలి: విప్

చుంచుపల్లి, అక్టోబర్ 17 -ప్రభాతవార్త: వ్యాపార రంగంలో దినదినాభివృద్ధి చెందాలని తెలంగాణ ప్రభుత్వ విప్ రేగా కాంతారావు అన్నారు. నూతన వాహనాన్ని ఆయన ప్రారంభించారు. రోజురోజుకు పెరుగుతున్న పోటీత్వాన్ని ఎదుర్కొని దినదినాభివృద్ధి చెందాలని సూచించారు. సోమవారం మండలంలోని మహేంద్ర షోరూం



లో బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకుడు వట్టం రాంబాబు కొనుగోలు చేసిన మహేంద్ర స్కార్పియో వాహనాన్ని ఆయన ప్రారంభించారు. వ్యాపార రంగంలో రోజురోజుకు సరికొత్త ఒరవడిని సృష్టించి అందరిలో అగ్రగామిగా నిలబడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దిండిగల రాజేందర్, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## డబ్ల్యూపీఎస్ అండ్ జీఏ ఆధ్వర్యంలో వాలీబాల్ పోటీలు

కొత్తగూడెం స్పోర్ట్స్, అక్టోబర్ 17 - ప్రభాతవార్త:



సింగరేణి కొత్తగూడెం ఏరియా వర్క్ పీపుల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం డిపార్ట్‌మెంటల్ వాలీబాల్ పోటీలు ప్రొఫెసర్ జయశంకర్ గ్రౌండ్‌లో నిర్వహించారు. ఈ పోటీలను టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్ పాల్గొని ప్రారంభించారు. క్రీడాకారులందరూ క్రీడా స్ఫూర్తితో ఆటలు ఆడాలని, ఆటలు ఆడటం ఆరోగ్యానికి ఎంతో దోహదపడతాయని అన్నారు. పీవీకే 5, వీకే 7 జట్ల హోరాహోరీగా జరిగిన ఈ పోటీల్లో పీవీకే జట్టుపై వీకే 7 జట్టు విజయం సాధించింది. ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ కో ఆర్డినేటర్ రాజశేఖర్‌రావు, జనరల్ కాప్టెన్ శ్రీనివాస్‌రెడ్డి, నిమ్మల రాజు, మురాద్, మోహన్‌రెడ్డి, భీముడు, భాస్కర్, ప్రేంకుమార్, వెంకటేశ్వర్లు, ఎస్ఎస్ఎస్ కో ఆర్డినేటర్ సాగర్, మహేష్, వినయ్, అశోక్, ఏరియా క్రీడాకారులు పాల్గొన్నారు.

## మోడీ చిత్రపటానికి పాలాభిషేకం

జూలూరుపాడు, అక్టోబర్ 17 - ప్రభాతవార్త:



బీజేపీ కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో పంట పొలాల్లో రైతులతో కలిసి ప్రధానమంత్రి మోడీ చిత్రపటానికి పాలాభిషేకం కార్యక్రమాన్ని నిర్వహించారు. బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి చిలుకూరి రమేష్ మాట్లాడుతూ... అంతర్జాతీయ మార్కెట్‌లో ఎరువులు ధరలు విపరీతంగా పెరిగాయని, ప్రధాని మోడీ రైతులకు భారీ సబ్సిడీలు ఇస్తున్నారని, డీఏపి ఒక కట్టకు రూ.2500, యూరియా ఒక కట్టకు రూ.2700 సబ్సిడీ, ఎన్‌పీకే కట్టకు రూ.1734 సబ్సిడీ, 20-20-13 కట్టకు రూ.1692 సబ్సిడీ ఇస్తుందని అన్నారు. అదే విధంగా కిసాన్ సమ్మాన్ నిధి నుంచి ఏడాదికి రైతులకు రూ.6 వేలు అందిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో నున్న రమేష్, సిరిపురపు ప్రసాద్, మోత్కూరి నాగేశ్వరరావు, కంచి సోమయ్య, భూక్యా శ్రీను, చిలుకూరి సత్యనారాయణ, పుల్లారావు, వందనపు సుబ్బు, కిరణ్‌లు పాల్గొన్నారు.

## గిరిజన గ్రామానికి ఇంటి నంబర్లు ఇవ్వాలని వినతి

లక్ష్మీదేవిపల్లి, అక్టోబర్ 17 - ప్రభాతవార్త:



మండలంలోని మోకాళ్లగుంపులో సుమారు 50 ఏళ్లగా గిరిజనులు నివాసం ఏర్పాటు చేసుకొని జీవనం సాగిస్తున్నారని, వారికి ఇంటి నంబర్లు కేటాయించాలని లక్ష్మీదేవిపల్లి జెడ్పీటీసీ మేరెడ్డి వసంత కోరారు. సోమవారం డీఎల్‌పీవోను కలిసి వినతి పత్రాన్ని అందించారు. ఇంటి నంబర్లు లేకపోవడంతో వారికి కరెంట్ మీటర్లు ఇవ్వడం లేదని, దీంతో గ్రామం మొత్తం అంధకారంలో కాలం వెళ్లదీస్తున్నారని, ఈ సమస్యను పరిష్కరించాలని కోరారు. ఆమె వెంట ఎంపీటీసీ ముక్కెర శిరీష ఉన్నారు.

## పాత అంజనాపురంలో రోడ్ల సమస్య వెంటనే పరిష్కరించాలి

సుజాతనగర్, అక్టోబర్ 17 - ప్రభాతవార్త:



మండలంలోని పాత అంజనాపురంలో రోడ్ల సమస్యను వెంటనే పరిష్కరించాలని సీపీఐ నాయకులు కోరారు. ఇది నాటు వేసే వరి పొలం కాదని, నిత్యం ప్రజలు నడిచే రోడ్డని వారు యద్దేవ చేశారు. సోమవారం సీపీఐ నాయకులు గ్రామంలో పర్యటించి రోడ్ల స్థితిని పరిశీలించారు. పంచాయతీలో ఉన్న మట్టి రోడ్లన్నీ సిమెంట్ రోడ్లుగా మార్చాలని డిమాండ్ చేశారు. బురదమయంగా మారిన రోడ్లను పరిశీలించి ప్రజలు నడిచేం దుకు నరకయాతన పడుతున్నారని అన్నారు. భూక్యా దస్రు, జక్కుల రాములు, కొమారి హనుమంతరావు, వేల్పుల భాస్కర్, కొమారి కృష్ణ, కత్తి వెంకన్న, ఎట్టి వెంకటేష్, భాస్కర్, శ్రీనులు పాల్గొన్నారు.

## పలు కార్యక్రమాల్లో పాల్గొన్న కొత్వాల

పాల్వంచ, అక్టోబర్ 17 - ప్రభాతవార్త:



పాల్వంచ పట్టణంలోని బొల్లోరిగూడెం కేటీపీఎస్ ఉద్యోగి వంగాల శ్రీనివాసరెడ్డి నూతన గృహ ప్రవేశం అనంతరం జరిగిన పూజల్లో డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు పాల్గొన్నారు. అనంతరం మండల పరిధిలోని కేశవాపురంలో పెద్దమ్మతల్లి దేవాలయం ఉద్యోగి బైరిశెట్టి శ్రీను మాతృమూర్తి ప్రథమ వర్ధంతిలో పాల్గొని నివాళులర్పించారు. ఆయన వెంట వై.రమణమూర్తి నాయుడు, దారా చిరంజీవి, గంధం నరసింహారావు, వెంగళరావు, పుల్లారావు, అనీల్, అప్పారావు, రాము పాల్గొన్నారు.

## మెకానిక్ షెడ్‌ను ప్రారంభించిన జడ్పీటీసి శ్రీలత

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:

మండల కేంద్రంలో గల ప్రధాన సెంటర్‌లోని అన్వర్ నూతన బైక్ మెకానికల్ వర్క్స్ అండ్ సర్వీస్ సెంటర్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న బూర్గంపహాడ్ జెడ్పీటీసీ సభ్యురాలు కామిరెడ్డి శ్రీలత రిబ్బన్ కటింగ్ చేసి షాప్ నీ ప్రారంభోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో లాయర్ ముత్యాల కిషోర్, న్యూ సెంచరీ కాన్వెంట్ కరస్పాండెంట్ ఆసిక్, గ్రామస్థులు బోల్లు సాంబ, షాబీర్ పాషా, దస్తగిరి, సీపీఎం పార్టీ మండల అధ్యక్షులు బత్తుల వెంకటేశ్వర్లు, జాస్థి వెంకటేశ్వర్లు, నజీర్, షోరభ్, గంగరాజు యాదవ్, గ్రామ వైద్యులు మహేష్, కన్నేపల్లి సతీష్, మందా ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.




## పిల్లల విద్యా విధానం మెరుగుపర్చాలి

కొత్తగూడెం టౌన్, అక్టోబర్ 17 - ప్రభాతవార్త:



పిల్లల విద్యావిధానం మెరుగుపర్చాలని 16వ వార్డు కౌన్సిలర్ మాచర్ల రాజకుమారి అన్నారు. అంగన్‌వాడీ కేంద్రాన్ని సోమవారం ఆమె సందర్శించారు. పిల్లలతో అక్షరాభ్యాసం, అన్నప్రాసన్న చేయించారు. పిల్లలకు విద్య నేర్పే విధానం మెరుగ్గా ఉండాలని, వారి ఎదుగుదలకు పౌష్టికాహారం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టీచర్ శ్రీదేవి, శివకుమారి, ఆయాలు, పిల్లలు, తల్లులు పాల్గొన్నారు.

## మైనార్టీ ఉపకార వేతనాలపై సమీక్ష నిర్వహించండి

కొత్తగూడెం, అక్టోబర్ 17 - ప్రభాతవార్త:



కేంద్ర మైనార్టీ మంత్రిత్వశాఖ వారు అందిస్తున్నపలు ఉపకార వేతనాలపై సంబంధిత విద్యాశాఖ అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించాలని మైనార్టీ జిల్లా అధ్యక్షుడు ఎండీ యాకూబ్‌ఫాషా కోరారు. సోమవారం కలెక్టరేట్‌లో జరిగిన గ్రీవెన్స్‌డేలో పాల్గొని కలెక్టర్‌కు వినతి పత్రాన్ని అందించారు. నేషనల్ స్కాలర్‌షిప్ పోర్టల్‌లో నమోదు చేసుకునేం దుకు విద్యా సంస్థల పేర్లు పోర్టల్‌లో చూపించవని, దీనికార ణంగా జిల్లా వ్యాప్తంగా అనేక మంది విద్యార్థులు ఉపకార వేతనాలకు ధర ఖాస్తు చేసుకోలేదని అన్నారు. ఈసమస్యలను పరిష్కరించాలని కోరారు. సర్వర్ మియా, జాకీర్ హుస్సేన్, హుస్సేన్ ఖాన్‌లు పాల్గొన్నారు.

## దళారులను నమ్మి మోసపోవద్దు

### - పారదర్శకంగానే పోడు భూమి సర్వే : ఎంపీడీవో

లక్ష్మీదేవిపల్లి, అక్టోబర్ 17 - ప్రభాతవార్త:



ప్రజలు అపోహలు, ప్రలోభాలకు గురై దళారులను నమ్మి డబ్బులిచ్చి మోసపోవద్దని, పారదర్శకంగానే పోడు భూముల సర్వే జరుగుతోందని ఎంపీడీవో రామారావు అన్నారు. సోమవారం మండలంలోని మైలారం, గట్టుమళ్ల పంచాయతీల్లో జరుగుతున్న ఆర్‌వోఎఫ్ఆర్ సర్వేను ఆయన పరిశీలించారు. సర్వే చేసే సమయంలో ఎలాంటి వివాదాలకు తావు లేకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని, భూమి మీకు ఇప్పిస్తామని ఎవరైనా వచ్చి డబ్బులు అడిగితే అలాంటి వారి వివరాలను తమకు తెలియజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతులు, ఎఫ్ఆర్‌సీ కమిటీ మెంబర్లు, పంచాయతీ కార్యదర్శులు సుమన్,సంధ్య, సిబ్బంది పాల్గొన్నారు.



# భూ సమస్యలపై వచ్చిన దరఖాస్తులను అనుసరించి నివేదికలు తయారు చేయాలి: కలెక్టర్

**కొత్తగూడెం, అక్టోబర్ 17 – ప్రభాతవార్త:**

భూ సమస్యలపై వచ్చిన ధరఖాస్తులను అనుసరించి మండలాల వారీగా నివేదికలు తయారు చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అన్ని శాఖల అధికారులతో ప్రజావాణి నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాలనుంచి వచ్చిన ప్రజల నుంచి సమస్యల వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రజావాణిలో ఎక్కువగా భూమికి సంబంధించిన సమస్యలు వస్తున్నాయని, ఇప్పటి వరకు వచ్చిన ధరఖాస్తులను మండలాల వారీగా విభజించి నివేదికలు అందజేయాలని ఆదేశించారు. ప్రజావాణిలో వచ్చిన ధరఖాస్తులను ఆయా శాఖల అధికారులకు ఎండార్స్ చేశారు.



సమగ్రంగా పరిశీలన చేసి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ సీఈవో విద్యాలత, డీఆర్డీవో మధుసూధన్‌రాజు, డీపీవో రమాకాంత్, ఆస్పత్రుల సేమన్వయ అధికారి రవిబాబు, పీఆర్, రోడ్లు భవనాలు, ఇరిగేషన్ ఈఈలు సుధాకర్, భీమ్లా, అర్జున్, డీడబ్ల్యూవో వరలక్ష్మి, ఆర్డీవో స్వర్ణలత పాల్గొన్నారు.



# గురుకులాల్లో వసతుల సంగతేంటి?

## -విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేసిన సర్కార్

## -జోడో యాత్ర బృందం పాదయాత్ర

**రఘునాథపాలెం అక్టోబర్ 17 ప్రభాతవార్త:**

గురుకులాల్లో వసతి సంగతి ఏంటి..విద్యాలయాలు ప్రారంభించి నాలుగు నెలలు గడుస్తున్నా ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉంది. కురుస్తున్న భవనాలు, పురుగుల అన్నంతో భోజనాలు భుజిస్తున్న విద్యార్థుల పరిస్థితి అగమ్యగోచరంగా ఉంది. ప్రభుత్వ విద్యాలయాల్లో ఏండ్లు గడుస్తున్న అందని దుస్తులు, పుస్తకాలు.. మాకు వద్దు ఈ గురుకులాలు అంటూ విద్యార్థుల గగ్గోలు పెడుతున్నారు. ఏండేండ్ల కిందట ఒక్కో విద్యార్థికి రూ. 950 ఇస్తున్న ప్రభుత్వం నేటికి కూడా అదే డబ్బులు ఎలా సరిపోతాయి. తెలంగాణ ప్రభుత్వం విద్య వ్యవస్థను నిర్వీర్యం చేసిన తీరు చూస్తుంటే పేరు గొప్ప.. ఊరు దిబ్బ అన్న చందంగా ఉంది. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ చేపట్టిన జోడో యాత్రకు సంఘీభావంగా ఖమ్మం నియోజకవర్గంలోని రఘునాథపాలెం మండలంలో చేపట్టిన యాత్ర ఆరవ రోజుకు చేరింది. పిసిసి సభ్యులు, మహ్మద్ జావిద్ బృందం ఈ మేరకు జింకలతండా నుంచి ప్రారంభించిన పాదయాత్రలో వివిధ సమస్యలు ప్రస్తావనకు వచ్చాయి. సిఎం కేసీఆర్ విద్యను బలోపేతం చేస్తామని గొప్పలు చెప్పి కనీసం సమస్యలను కూడా పట్టించుకున్న పరిస్థితి కూడా లేదని బృందం పేర్కొంది. గురుకుల పాఠశాలలో సమస్యలు తాండవిస్తున్నాయని సరైన వసతులు లేక విద్యార్థులు ఉండే పరిస్థితి లేదని పాదయాత్రలో తమ గోడును వెలిబుచ్చారు. తెలంగాణ వస్తే నీళ్లు, నిధులు, నియామకాలు చూస్తామనుకున్న పేద ప్రజలకు ఒరిగిందేమి లేదని ఏండేండ్ల క్రితం నుంచి ఇప్పటి వరకు కూడా సమస్యలు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉన్నట్లు తెలిపారు. ప్రభుత్వ పథకాల పేరిట ప్రజా ధనాన్ని దోచుకుంటూ ప్రజలను గాలికి వదిలేసిన తీరు చూస్తుంటే రాబోవు రోజుల్లో కాంగ్రెస్ పార్టీ అధికారం కోసం ఎదురుచూస్తున్నారని వివరించారు. గ్రామ గ్రామాన చేపట్టిన పాదయాత్రలో బృందానికి నుదుట తిలక దిద్ది హారతులు పట్టి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఆయా ప్రాంతాలలో స్వయంగా పాదయాత్రలో డ్రైనేజీ, రహదారులలో నిలిచిన నీరు, మురికి గుంతల తీరు తెన్నులను పరిశీలించిన బృందం సమస్యలను జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రఘునాథపాలెం మండల సీనియర్ నాయకులు బాలాజీ నాయక్, కొంటెముక్కల నాగేశ్వరరావు, కరుణాకర్‌రెడ్డి, నర్సి రెడ్డి, రమణ, జహీర్, యశ్వత్, వసీం, గౌస్, భిక్షం, అబ్బాస్, ఉపేందర్, సత్రు, సైదులు, వెంకన్న, సీతారామరాజు, కోటి, చిన్ని, పుల్లయ్య పాల్గొన్నారు.



# ద్విచక్రవాహనంపై పివో పర్యటన

## -పోడు భూముల సర్వే పనితీరును క్షేత్రస్థాయిలో పరిశీలన

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**

భద్రాచలం ఐటిడిఏ పీవో గౌతమ్‌పోట్రు సోమవారం దుమ్ముగూడెం మండలంలో పర్యటించారు. ఇటీవల పోడుభూముల సర్వేను ఫారెస్టు అధికారులు, గ్రామపంచాయతీ కార్యదర్శులు సంయుక్తంగా నిర్వహిస్తున్నారు. మండల పరిధిలోని ఆర్లగూడెం గ్రామపం చాయతీ పరిధిలో పోడుభూముల సర్వేను క్షేత్రస్థాయిలో పరిశీలించడానికి వెళ్ళిన పీవో అడవిలోకి వెళ్ళుటకు రహదారి సౌకర్యం సరిగ్గా లేక తానే స్వయంగా ద్విచక్రవాహనం నడుపుకుంటూ పోడుభూముల సర్వేను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఆర్లగూడెం నుండి సుమారు రెండు కిలోమీటర్ల దూరంలో ఉన్న పోడు భూములు ఉన్న ప్రాంతాన్ని ద్విచక్ర వాహనం నడుపుకుంటూ వెళ్ళారు. క్షేత్ర స్థాయిలో సిబ్బంది పనితీరును పర్యవేక్షించి పోడు భూముల సర్వేను త్వరితగతిన పూర్తి చేయాలనే ఉద్దేశ్యంతో ద్విచక్రవాహనంపై వెళ్ళి పర్య వేక్షించారు. ఐఏఎస్ అధికారి ద్విచక్ర వాహనం నడుపుకుంటూ పోడుభూముల సర్వే జరుగు తున్న ప్రాంతానికి వెళ్ళడం పట్ల ఆ ప్రాం త గిరిజనులు ఆశ్చర్యంగా చూశారు. ప్రతి దరఖా స్తుదారుడి భూమిని ధరఖాస్తు చేసుకున్న భూమి పై సర్వే నిర్వహించి నివేదికలు త్వరిత గతిన పూర్తి చేయాలని సిబ్బందిని ఆయన ఆదేశించారు.

# మాకు న్యాయం చేయండి సారూ..

## - కన్నకొడుకే మమ్మల్ని మోసం చేస్తున్నాడు

## - మేం బతకడమే కష్టంగా మారుతోంది

## - కలెక్టర్ ఎదుట గోడు వెల్లబోసుకున్న వృద్ధురాలు

**కొత్తగూడెం, అక్టోబర్ 17 – ప్రభాతవార్త:**

కష్టాల్లో ఉన్నప్పుడు నా అనే వాళ్లు తోడుగా ఉంటారని... కడుపున పుట్టిన కొడుకులే వృద్ధాప్యలో తనకు ఆసరా అవుతారని భావించిన ఆ తల్లికి కొడుకే కష్టాలు తెచ్చిపెడుతున్నాడు. అసలే 75 ఏళ్ల వృద్ధురాలు... భర్త లేడు... మొత్తం ముగ్గురు కుమారులు... నలుగురు కుమార్తెలు. కుమార్తెలకు వివాహం చేసేశారు. జిల్లాలోని అన్నపురెడ్డిపల్లి మండలం పెద్దిరెడ్డిగూడెం పంచాయతీ బూరుగుగూడెం గ్రామానికి చెందిన చందావత్ లక్ష్మి అనే వృద్ధురాలి గోడు ఇది... సోమవారం కలెక్టరేట్‌లో జరిగని గ్రీవెన్స్‌డేకు వచ్చి జిల్లా బాస్ ఎదుట కన్నీటి పర్యంతమైంది. తన మాటల్లోనే... ఆ భర్త చందావత్ లాలు గత 20 ఏళ్ల క్రితం మరణించాడు., మా దంపతులకు ముగ్గురు మగపిల్లలు, నలుగురు ఆడపిల్లలు ఉన్నారు. ఆడపిల్లలకు వివాహం చేపించారు. పెద్ద కొడుకు నాగేశ్వరరావు, రెండవ కొడుకు లచ్చిరాం, మూడవ కుమారుడు బాలాజీ ఉన్నారు. వీరిలో ఇద్దరికి పెళ్లిళ్లు అయ్యాయి. చిన్నా కుమారుడు పూర్తిగా దివ్యాంగుడు. రెండు కాళ్లు, రెండుచేతులు పనిచేయడం లేదు. నా సహాయం లేకుండా అతను జీవించడం కష్టం. ప్రస్తుతం మేం





ఉంటునన ఇంట్లో నా రెండవ కుమారుడు లచ్చిరాం, అతని భార్యాపిల్లలు, నేను, నా చిన్న కొడుకు ఉంటున్నాం. నన్ను, నా చిన్న కొడుకును వాళ్లు పట్టించుకోవడం లేదు. 20 ఏళ్లనుంచి మమ్మల్ని ఇబ్బందులకు గురి చేస్తున్నారు. నా పేరున ఉన్న 8.29 ఎకరాల భూమిలో జామాయిల్ తోట వేసుకొని చెట్లు నరికి వచ్చిన సొమ్మును నా రెండవ కుమారుడు లచ్చిరాం తీసుకున్నాడు. మాకు ఏమీ ఇవ్వలేదు. నా పేరున ఉన్న భూమిలో, వికలాంగుడైన నా కొడుకు బాలాజీ పేరున ఉన్న భూమిలో రెవెన్యూ రికార్డుల్లో తన పేరు మార్పించుకున్నాడు. మొత్తం 24 ఎకరాల్లో వచ్చే ఫలసాయాన్ని మొత్తం 20 ఏళ్లుగా నా రెండవ కుమారుడే అనుభవిస్తున్నాడు. ఈ విషయంపై అనేకమార్లు గ్రామ పెద్ద సమక్షంలో పంచాయతీ నిర్వహించినా, గ్రామ పెద్దలు, బందువుల చెప్పినా నా రెండవ కుమారుడు లచ్చిరాం వినిపించుకోవడం లేదు. మాకు న్యాయం చేయండి. ఈ వయస్సులో కూలీనాలీ చేసి నా చిన్న కుమారుడిని పోషించుకునే ఓపిక నాకు లేదు. కావున మాపై దయ ఉంచి న్యాయం చేయాలని, పూర్తి విచారణ జరిపించాలని కోరారు.

# అర్జీదారులకు త్వరితగతిన ప్రభుత్వ ఫలాలు అందేలా చొరవ చూపాలి

## -ఐటిడిఏ పరిపాలనఅధికారి భీమ్

**భద్రాచలం(ఐటిడిఏ), ప్రభాతవార్త:**



సదూర ఆదివాసీ గిరిజన గ్రామాల నుండి స్వయం ఉపాధి పథకాల కోసం, జీవనోపాధి పెంపొందించుకోవడానికి గిరిజన దర్బార్‌లో దరఖాస్తు చేసుకొన్న అర్జీదారులకు త్వరత గతిన ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా సంబంధిత అధికారులు చొరవ చూపాలని ఐటీడీఏ పరిపాలన అధికారి భీమ్ అన్నారు. ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి, సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ అధికారిక పనులపై వెళ్ళినందున, సోమవారం నాడు ఐటిడిఏ సమావేశం మందిరంలో నిర్వహించిన గిరిజన దర్బార్‌లో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన గిరిజనుల నుండి అర్జీలు స్వీకరించినట్లు ఆయన అన్నారు. ఐటీడీఏ పరిధిలో ఉన్నవి వెంటనే పరిష్కరించి, మిగతా వాటిని సంబంధిత అధికారులకు పంపుతూ అర్హులైన ప్రతి ఒక్క గిరిజన కుటుంబాలకు, ఐటిడిఏ ద్వారా విడుదలవుతున్న సంక్షేమ పథకాలు అందే విధంగా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఆయన ఆదేశించారు. ఎక్కువ శాతం పోడు భూములు సమస్యలు, వ్యక్తిగత సమస్యలు, స్వయం ఉపాధి ద్వారా జీవనోపాధి పెంపొందించుకోవడానికి ట్రైకార్ ద్వారా లభించే పథకాలు, వ్యవసాయం, కరెంటు, ఇతర పథకాల గురించి అర్జీలు సమర్పించారని, గిరిజన దర్బార్‌లో సమర్పించిన అర్జీలను ప్రత్యేక రిజిస్టర్లో నమెదుచేసి, విడతల వారీగా అర్హులైన లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అందే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన అన్నారు.

# భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ అడల్ట్ లీడర్స్ మీట్

**కొత్తగూడెం, అక్టోబర్ 17 – ప్రభాతవార్త:**

సింగరేణి డిస్ట్రిక్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ అడల్ట్ లీడర్స్ మీట్‌ను సోమవారం స్థానిక చిల్డ్రన్స్ పార్కులోని సింగరేణి హెడ్ క్వార్టర్స్ కార్యాలయంలో నిర్వహించారు. వివిధ ప్రాంతాలకు చెందిన యూనిట్ లీడర్లు పాల్గొన్నారు. డీజీఎం పర్సనల్ వెల్ఫేర్ కే.శ్రీనివాసరావు మాట్లాడుతూ... స్కౌట్స్ అంటేనే సేవా అని, కష్టాల్లో ఉన్న వారికి, తోటి వారికి సహాయపడాలనే ఉద్దేశం ఈ స్కౌట్స్ అండ్ గైడ్స్‌లోనే కాకుండా ప్రతీ ఒక్కరి మదిలో నాటాలని, ప్రతీ ఒక్కరూ ఆచరించేలా చేయాలని అన్నారు. ఈ డ్రెస్‌కి గొప్ప హుందాతనం గౌరవం




ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సీహెచ్ శారద, హైమావతి, పర్సనల్ ఆఫీసర్ సుశీల్‌కుమార్, భాస్కర్, సాయినిరంజన్, వెంకటస్వామి, వివిధ ఏరియాల రోవర్ స్కౌట్ లీడర్లు, రేంజర్ టీం లీడర్లు, స్కౌట్ మాస్టర్లు, గైడ్ కెప్టెన్లు పాల్గొన్నారు

# ప్రతిష్టాత్మకంగా గురుకులాల్లో ఆంగ్ల విద్య

**-నిరుపేద విద్యార్థులకు ఉచిత అవకాశం**
**-ఆడబిడ్డలు కంట తడి పెట్టవద్దు**
**-ప్రభుత్వ వైద్యశాలలో ప్రసవాల్ని ప్రోత్సహించాలి**
**-చెక్కుల పంపిణీ సభలో మంత్రి పువ్వాడ**
**లబ్ధిదారులతో కలిసి మంత్రి సహపక్తి భోజనం**

రఘునాథపాలెం, అక్టోబర్ 17(ప్రభాతవార్త): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరుపేద విద్యార్థులను దృష్టిలో పెట్టుకొని ప్రతిష్టాత్మకంగా గురుకులాల్లో ఆంగ్ల విద్యను ప్రవేశపెట్టిందని రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ అన్నారు. సోమవారం ఖమ్మం నియోజకవర్గంలోని వివిధ పథకాల కింద మంజూరైన లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పేద ప్రజల శ్రేయస్సు కోసం ప్రభుత్వం వివిధ సంక్షేమ పథకాలు అమలు చేస్తుందన్నారు. పేదింటి ఆడపిల్లల పెండ్లిళ్ల భారం కాకుండా ఉండాలనే లక్ష్యంతో సిఎం కేసీఆర్ దేశంలో ఎక్కడా లేని విధంగా షాదిముబారక్, కళ్యాణ లక్ష్మి పథకాలను ప్రవేశపెట్టి వారికి పెద్దదిక్కుగా నిలుస్తున్నారన్నారు. ఆడబిడ్డలు కంటతడి పెట్ట వద్దని, వారి పెండ్లిళ్ల కోసం అప్పులు చేయకుండా ఉండాలనే ఉద్దేశ్యంతో ఈ పథకాల ద్వారా వారి కుటుంబాలలో వెలుగులు నింపుతున్నారన్నారు. ప్రభుత్వం ఏర్పడిన ఏనిమిది ఏండ్ల హయంలో కార్పొరేట్ పాఠశాలలో చదువుకోలేని వారి కోసం గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేసి పెద్దపీట వేసిందన్నారు. ప్రతి ఇంట్లో కుల, మతాలకు అతీతంగా ఆడపిల్లలు ఎప్పుడు నవ్వుతూ జీవించే విధంగా ఆర్థిక స్థోమత లేని తల్లిదండ్రులు వివాహాలు చేసే సందర్భాల్లో ఈ పథకాలు దోహదపడతాయన్నారు. ప్రభుత్వ వైద్యశాలల్లో ప్రసవాలను ప్రోత్సహించాలని



సాధారణ ప్రసవాల కోసం సిఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన కేసీఆర్ కిట్ల వల్ల మంచి ఫలితాలు వస్తున్నాయన్నారు. ఈ పథకం కింద ఆడపిల్ల జన్మిస్తే రూ. 13వేలు, మగ పిల్లవాడు జన్మిస్తే రూ. 12వేల చొప్పున ప్రసవాల అనంతరం తల్లుల ఖాతాల్లో ప్రభుత్వం జమచేస్తుందన్నారు. నియోజకవర్గంలో 64 చెక్కులకు రూ. 64 లక్షల విలువైన వాటిని లబ్ధిదారులకు అందించారు. కళ్యాణలక్ష్మి, షాదిముబారక్ పథకం కింద నేటి వరకు రూ.70 కోట్లు అందించడం జరిగిందన్నారు. అనంతరం మంత్రి లబ్ధిదారులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్లు శైలజ, నరసింహారావు, మేయర్ పునుకొల్లు నీరజ, నియోజకవర్గంలోని లబ్ధిదారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.




# స్కేటింగ్‌లో సర్వజ్ఞ విద్యార్థి ప్రతిభ

ఎడ్యుకేషన్ ఖమ్మం, అక్టోబర్ 17 ప్రభాతవార్త: సర్వజ్ఞ స్కూల్‌కు చెందిన ఎ.నివేదిత శోషిని స్కేటింగ్‌లో అద్భుత ప్రతిభను కనబర్చింది. రోలర్ స్కేటింగ్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన రోలర్ స్కేటింగ్ ఛాంపియన్‌షిప్ 2022 నందు అద్భుతమైన ప్రతిభను కనబర్చి ఒక బంగారు పతకం, రెండు వెండి పతకాలను గెలుపొంది పలువురి ప్రశంసలు అందుకుంది. హైదరాబాద్‌లో జరిగే రాష్ట్రస్థాయి స్కేటింగ్ పోటీలకు సెలక్ట్ కావడం జరిగింది. అతి చిన్న వయస్సులో ఇంతటి ప్రతిభను కనబరిచిన చిన్నారిని పలువురు అభినందించారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ ఆర్‌వి నాగేంద్రకుమార్ మాట్లాడుతూ స్కేటింగ్‌లో తమ పాఠశాల చిన్నారి నివేదితను అభినందిస్తూ తమమ స్కూల్ విద్యార్థులను చదువుతో పాటు అన్ని రకాల అంశాలలో ప్రోత్సహించి ముందుంచడానికి వినూత్న ప్రణాళికలతో ముందుకెళ్తున్నామని తెలిపారు. ఆటలు చిన్నారుల మానసిక, శారీరక వికాసానికి ఎంతగానో దోహదపడతాయని, అందువల్లనే తాము విద్యార్థులను అన్ని రంగాలలో ప్రోత్సహిస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో డైరెక్టర్స్ ఆర్‌వి నాగేంద్రకుమార్,నీలిమ, ప్రిన్సిపాల్ అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.



# జాతీయ పంచాయతీ అవార్డులకు ప్రతిపాదనలు సమర్పించాలి

**-జిల్లా కలెక్టర్ విపి గౌతమ్**

ఖమ్మం, అక్టోబర్ 17 ప్రభాతవార్త: జాతీయ పంచాయతీ అవార్డులకు ప్రతిపాదనలు సమర్పించాలని జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ అన్నారు. సోమవారం జిల్లా ప్రజాపరిషత్ సమావేశ మందిరంలో అధికారులతో జాతీయ పంచాయతీ అవార్డులకు ప్రతిపాదనల సమర్పణపై జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అవార్డుల ఎంపికకు ప్రాధాన్యత రంగాల్లో ప్రగతిని సూచించాలన్నారు. 130 ప్రశ్నలు ఉన్నట్లు, ఆ ప్రశ్నలకు సంబంధించి



ఆయా శాఖల నుండి సమాధానాలు సవివరంగా సమర్పించాలన్నారు. సంక్షేమం,ఆర్డీవో, మిషన్ భగీరథ, వైద్య ఆరోగ్య, విద్య,విద్యుత్,హౌజింగ్, వ్యవసాయం జిపిడిపి, పౌరసరఫరాలు తదితర శాకల పారమీటర్స్ ప్రకారం చేపట్టిన ప్రగతిని విపులంగా తెలపాలన్నారు. సంబంధిత పారామీటర్స్‌లో చేపట్టిన వినూత్న చర్యల గురించి తెలపాలన్నారు. సీజనల్ వ్యాధుల నియంత్రణకై డ్రైడే కార్యకలాపాలు,ప్రత్యేక వైద్య శిబిరాలు, హోటళ్ళు, వసతి గృహాల్లో ఆహార తయారీదార్లకు టైపాయిడ్ టెస్టులు, టీకాలు, జన్‌ధన్ ఖాతాలు, పల్లె ప్రకృతి వనాలు, ఒపెన్ స్థలాలు అండర్‌బ్రిడ్జిల గ్రీనరీ, పాఠశాలల అభివృద్ధి తదితర పనుల విషయమై ప్రతిపాదనలలో పొందుపర్చాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు స్నేహత మొగిలి, ఎన్.మధుసూదన్,డిఆర్‌వో శిరీష, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# స్కేటింగ్ పోటీలలో త్రివేణి విద్యార్థుల ప్రతిభ

విద్యావిభాగం ఖమ్మం, అక్టోబర్ 17 ప్రభాతవార్త: త్రివేణి పాఠశాల విద్యార్థులు రోలర్ స్కేటింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా వారు జిల్లా స్థాయిలో నిర్వహించిన స్కేటింగ్‌లో వివిధ పతకాలు సాధించారని త్రివేణి పాఠశాలల డైరెక్టర్ డాక్టర్ వీరేంద్రచౌదరి తెలిపారు. చేతన్ (యుకెజి) రాష్ట్రస్థాయిలో ప్రథమ- బంగారు పతకం, జిల్లా స్థాయిలో యస్. శ్రేష్ట(3వ తరగతి) ప్రథమ-బంగారు పతకం, యస్.స్విటిన్ (1వతరగతి) తృతీయ-కాంస్య పతకం సాధించారు. వీరిని ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్ అభినందించారు. ఈ కార్యక్రమంలో త్రివేణి - కృష్ణవేణి పాఠశాలల అధిపతి వై.వెంకటేశ్వరరావు, సిఆర్‌వో మురళీకృష్ణ, ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్, వైస్ ప్రిన్సిపాల్ శ్రీదేవి,క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్, అకాడమిక్ ఇంచార్జ్ ముస్తఫా, ఐఐటి అకాడమిక్ ఇంచార్జ్ అశోక్, ఉపాధ్యాయ, ఉపాధ్యాయినిలు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.





# లక్ష్మినగర్ కాలనీలో దుస్తుల పంపిణీ

రఘునాథపాలెం, అక్టోబర్ 17 ప్రభాతవార్త: మాతృభూమి సేవా సొసైటీ నిర్వాహకులు సోమవారం శ్రీ లక్ష్మినగర్ కాలనీలో నివసిస్తున్న వలస కార్మికులకు ఉచితంగా దుస్తులను పంపిణీ చేశారు. సుమారు 100 మందికి వాసవి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో వాటిని పేదలకు అందజేశారు. సేవా కార్యక్రమాలలో భాగంగా కాలనీవాసులకు చీరలు, వివిధ రకాల దుస్తులను వారికి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాతృభూమి సేవా ఫౌండేషన్ అధ్యక్షులు రామకృష్ణ, సెక్రటరీ తారకరామ్ పాల్గొన్నారు.

# అసిస్టెంట్ కమిషనర్‌కు బాలోత్సవ్ ఆహ్వాన పత్రిక అందజేత

కార్పొరేషన్, అక్టోబర్ 17(ప్రభాతవార్త): భద్రాచలంలో వచ్చే నెల 12 నుంచి బాలల పండుగ సందర్భంగా రామయ్య సన్నిధిలో బాలోత్స వ్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు, ఈ కార్యక్రమానికి తప్పకుండా రావాలని ఖమ్మం మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ మల్లీశ్వరికి ఆట బాలోత్సవ్ ఆహ్వాన పత్రికను నిర్వాహకులు అందజేశారు. చిన్నారుల కళా ప్రదర్శనలు, 24 అంశాలు, 44 విభాగాలలో పోటీలు ఉంటాయని నేషనల్ లైవ్ చిల్డ్రన్స్‌డే సెలబ్రేషన్ సందర్భంగా వచ్చే నవంబర్ 12 నుంచి 14 వరకు శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయ ప్రాంగణంలోని మిథిల స్టేడియం ఎదురుగా చిత్రకూట మండపంలో బాలోత్సవ్



జరుగుతుందని, 4 నుంచి 16సంవత్సరాల మధ్య వయసు గల బాలబాలికలు పాల్గొనే ఈ వేడుకలో మూడు కేటగిరీలలో పోటీలు జరుగుతాయన్నారు. బాలోత్సవ్‌కు వచ్చే విద్యార్థులందరికి ఉచిత వసతి, భోజనం ఉచిత ఎంట్రీలు కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అవార్డు టీచర్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ నాయుడు, ఆర్గనైజర్ రమేష్ పాల్గొన్నారు.

# 19న ఐజేయు జిల్లా సమావేశం

**-హాజరుకానున్న రాష్ట్ర ప్రధాన కార్యదర్శి**
**విరాహహత్ అలీ, రాంనారాయణ**

ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి, ఖమ్మం : టీయూడబ్ల్యూజే (ఐజేయు) ఖమ్మం జిల్లా తొలి కార్యవర్గ సమావేశం ఈ నెల 19న ఖమ్మం నగరంలోని కోణార్క్ హోటల్‌లో ఉదయం 10 గంటలకు జరుగుతుందని, ఆ యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వనం వెంకటేశ్వర్లు, ఏనుగు వెంకటేశ్వర్లు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా టీయూడబ్ల్యూజే (ఐజేయు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.విరాహత్ అలీ, రాష్ట్ర ఉపాధ్యక్షులు కె.రాంనారాయణ, జాతీయ కౌన్సిల్ సభ్యులు రవీంద్రశేషు హాజరవుతారని వారు తెలిపారు.ఈ సమావేశంలో ప్రస్తుతం జిల్లాలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలపై సంఘం ఆధ్వర్యంలో చేపట్టబోయే కార్యాచరణకు సంబంధించి ఈ సమావేశంలో విస్తృతంగా చర్చించనున్నారని వారు తెలిపారు. కావున జిల్లా కమిటీ బాధ్యులు, సభ్యులు,ముఖ్యులు ఈ సమావేశానికి సకాలంలో హాజరై విజయవంతం చేయాలని వారు కోరారు.

# ఇంజనీరింగ్ అధికారులు, కాంట్రాక్టర్లతో మేయర్ సమావేశం

కార్పొరేషన్ అక్టోబర్ 17 ప్రభాతవార్త: ఇంజనీరింగ్ అధికారులు, కాంట్రాక్టర్లతో నగర మేయర్ పునుకొల్లు నీరజ సోమవారం కార్పొరేషన్ కార్యాలయం కాన్ఫరెన్స్ హాల్‌లో సమావేశం నిర్వహించారు. కార్పొరేషన్ పరిధిలో అభివృద్ధి పనులకు టెండర్లు వేసిన కాంట్రాక్టర్లు బస్తీ దవాఖానాలు, మన ఊరు..మన బడి పాఠశాలలు మొదలైన పనులను త్వరితగతిన పూర్తి చేయాలని, డివిజన్‌లో సిసి కాలువల నిర్మాణ పనులకు టెండర్లు వేసి ఇంకా పనులను మొదలు పెట్టని వాటిని మొదలుపెట్టి నెలరోజుల్లో పనులను పూర్తి చేయించాలని ఇంజనీరింగ్ అధికారులకు ఆదేశించారు. నగర ప్రజలకు ఇబ్బంది



కలగకుండా పనులు చేసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో ఇజనీరింగ్ అధికారులు, కాంట్రాక్టర్లు, కార్పొరేటర్లు పాల్గొన్నారు.




# పోడు భూముల సర్వేలో పాల్గొన్న జడ్పీటీసీ శ్రీలత

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :



భద్రాద్రికొత్తగూడెం జిల్లా మల్లెలమడుగు గ్రామపంచాయతీ గ్రామంలో, సారపాక పంచాయతీ భాస్కర్ నగర్ పరిధిలోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విఫ్, పినపాక శాసనసభ్యులు మరియు భద్రాద్రికొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షులు రేగా కాంతారావు ఆదేశాల మేరకు సోమవారం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న పోడు భూముల సర్వే విషయంలో ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలుగకుండా ఎఫ్ఆర్సీ కమిటీ వారి సహాయ సహకారలు అందించడంతో పాటు బూర్గంపహాడ్ మండల జడ్పీటీసీ కామిరెడ్డి శ్రీలత పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీలత మాట్లాడుతూ .. పోడు భూములు సాగు చేసుకుంటున్న ప్రతి ఒక్కరికి పోడు పట్టాలు అందుతాయని, పోడు సాగుదారులకు హక్కు కలుగుతుందని అన్నారు. అర్హులైన పోడు సాగుదారులకు పట్టాలు మంజూరు చేస్తారని, పట్టాలు వచ్చిన రైతులకు రైతు బంధు పథకం అమలు చేయడం జరుగుతుందని అన్నారు. పోడు భూముల సమస్య పరిష్కారానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విఫ్ రేగా కాంతారావు సీఎం కేసిఆర్ దృష్టికి తీసుకువెళ్ళారని, పోడు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని, అనేక సార్లు సమస్యను సీఎంకు వివరించడం జరిగిందన్నారు. దీంతో కేసిఆర్ నిర్ణయం ప్రకారం పోడు సర్వే జరుగుతున్నదన్నారు. త్వరలోనే సర్వే పూర్తి అవుతుందని పోడు సాగుదారులు ధైర్యంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బూర్గంపహాడ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పోడి ముత్యాలమ్మ, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గోపిరెడ్డి రమణారెడ్డి, నాగినేనిప్రోలు రెడ్డిపాలెం సర్పంచ్ భూక్య శ్రావణి, ఉపసర్పంచ్ యడమకంటి ఝాన్సీ, బిఆర్ఎస్ పార్టీ నాయకులు పొడియం నరేందర్, ఎఫ్ఆర్సీ కమిటీ సభ్యులు, అడవీ శాఖ అధికారులు, గ్రామపెద్దలు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం

అశ్వాపురం, ప్రభాతవార్త, ఆక్టోబర్17:



భారతీయ జనతా పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో సోమవారం మొండికుంట గ్రామంలో భారత ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం ఆ పార్టీ రాష్ట్ర నాయకులు ముస్కు శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కిసాన్ సమాన్ యోజన పథకం ద్వారా దేశ వ్యాప్తంగా ఉన్న రైతులకు 12వ విడత రూ.2000 చొప్పున రైతుల ఖాతాల్లో జమ చేయడం జరిగిందన్నారు. అందులో భాగంగానే రాష్ట్ర పార్టీ పిలుపులో భాగంగా పాలాభిషేకం కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. తాటిపాముల ఐలయ్య, లింగారెడ్డి, రాములు, పి.వెంకటరెడ్డి, రవీందర్‌రెడ్డి, ఎం.వెంకటరెడ్డి, సురేష్, రామకృష్ణ, మార్గండేయులు తదితరులు పాల్గొన్నారు.

## వర్కర్లకు మెడికల్ అటెండెన్స్ పుస్తకాలు అందజేయాలి

మణుగూరు, ప్రభాతవార్త, ఆక్టోబర్17:



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో పని చేసే ఓబీ వర్కర్లకు మెడికల్ అటెండెన్స్ పుస్తకాలు అందజేయాలని కోరుతూ ఐఎఫ్టీయూ ఆధ్వర్యంలో సోమవారం ఏరియా ఇంచార్జి ఎస్వోటూ జీఎంకు ఎండి రజాక్‌పాషా వినతి పత్రం అందజేశారు. ఆ కార్యక్రమంలో నాసర్‌పాష, మంగిలాల్, రాము, రవి, గురుమూర్తి, శివ, రామకృష్ణ, వెంకటనారాయణ, నాగేశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టు మాతృమూర్తి మృతికి నివాళి

రఘునాథపాలెం, అక్టోబర్17 ప్రభాతవార్త:



ప్రముఖ తెరాస నాయకుడు, జర్నలిస్టు జక్కుల వెంకటరమణ మాతృమూర్తి జక్కుల రాధా సులోచన సోమవారం మృతి చెందారు. సమాచారం తెలు సుకున్న రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ సులోచన మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వరి నివసానికి వెళ్లిన మంత్రి కుటుంబ సభ్యులను ఓదార్చి తమ ప్రగాఢ సానుభూతి, సంతాపాన్ని వ్యక్తం చేసి ఆమె ఆత్మకు శాంతిచేకూరాలని ప్రార్ధించారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

పినపాక ప్రభాతవార్త:



మండల పరిధిలోని మల్లారం గ్రామనికి చెందిన ఇర్ప పాపయ్య అనారోగ్య కారణంగా కొద్దిరోజుల క్రితం మృతిచెందారు. విషయం తెలుసుకున్న మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గోడిశాల రామనాథం మృతుని కుటుంబాన్ని పరామర్శించి, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పొదెం వీరయ్య ఆదేశాల మేరకు ఆర్ధిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు కొమరం వెంకటేశ్వర్లు, జాడి రాంబాబు, జిల్లా రైతు కిసాన్ డైరెక్టర్ కొమరం రాంబాబు, చందా ప్రసాద్, బోల్లి కృష్ణ, పడిగ సాయి, రాంగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## మెపా జిల్లా ఉపాధ్యక్షుడుగా రమేష్

భూపాలపల్లి, అక్టోబర్ 17, ప్రభాతవార్త



భూపాలపల్లి జిల్లా మెపా అధ్యక్షుడు రేగుల సహదేవ్ ముదిరాజ్ ఆద్వర్యంలో సోమవారం జిల్లా ఉపాధ్యక్షుడుగా కౌటం రమేష్ ముది రాజ్‌ను నియమించారు. నియామకం ఉత్తర్వులను రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కొత్తగట్టు శ్రీనివాస్ ముదిరాజ్, ప్రధాన కార్యదరి్శ పులి దేవేందర్‌లు ఈ నియామక ఉత్తర్వులు జారీ చేయగా సోమవారం నాయకులు గూల్ల సత్తయ్య, పోతిరెడ్డి సత్తయ్య, పల్లెబోయిన సురేష్‌లు అందజేశారు.

## గ్రంధాలయ అభివృద్ధి కోసం చర్యలు

భూపాలపల్లి, అక్టోబర్ 17, ప్రభాతవార్త



జిల్లాలో గ్రంధాలయాల అభివృద్ధి కోసం కృషి చేయనున్నట్లు ఆ సంస్థ చైర్మన్ బుర్ర రమేష్ వెల్లడించారు. పట్టణంలోని కార్యాలయంలో సోమవారం సంస్థ కార్యదర్శి టి శ్రీలత, ఇతర అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ నూతన జిల్లా భవన నిర్మాణం, తాడిచర్ల శాఖ గ్రందాలయ భవన నిర్మాణం, ఖాళీల భర్తీ, పుస్తకాలు, ఇతర సామాగ్రి వంటి అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో గ్రంధపాలకులు చంద్రమౌళి, రాకేష్, శారద పాల్గోన్నారు.

## జిఎంఆర్ఎం ట్రస్ట్ ఆద్వర్యంలో అన్నదానం

భూపాలపల్లి, అక్టోబర్ 17, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేం ద్రంలోని 100 పడకల ఆసుపత్రి ఆవరణలో సోమవారం రోగులకు జిఎంఆర్ఎం ట్రస్ట్ ఆద్వర్యంలో అన్నదాన కార్యక్రమంను చేపట్టగా సుమారు 150 మంది పాల్గోన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేష , మున్సిపల్ చైర్ పర్సన్ సెగ్గెం వెంకటరాణిసిద్ధూ, వైస్ చైర్మన్ కొత్త హరిబాబు, జిల్లా రైతు బందు సమితి అద్యక్షుడు హింగే మహేందర్, ఎంపిపి మందల లావణ్యాసాగర్‌రెడ్డి, పీఏసిఎస్ చైర్మన్ మేకల సంపత్ కుమార్, వైస్ ఎంపిపి సముద్రాల దీపరాణిశ్రీనివాస్, యూత్ అర్బన్ అద్యక్షుడు బుర్రరాజు, శ్రీకాంత్ పటేల్, కట్ల పూర్ణచందర్ పాల్గోన్నారు.

## కులగణనతోనే సామాజిక న్యాయం

భూపాలపల్లి, అక్టోబర్ 17, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని జయశంకర్ విగ్రహం వద్ద సోమవారం జనాబా గణన సెన్సెస్‌లో బీసీల అంశాన్ని చేర్చాలని కోరుతూ ప్రధానమంత్రికి కోటి ఉత్తరాల కార్యక్రమంను చేపట్టారు. పద్మశాలీ సంఘం విద్యా విభాగం జిల్లా అద్యక్షుడు కుసుమ క్రిష్ణమోహన్ ఆద్వర్యంలో కోటి ఉత్తరాల కార్యక్రమంను చేపట్టారు. ప్రముఖ సామాజికవేత్త డాక్టర్ పరికిపండ్ల అశోక్ ఆద్వర్యంలో దేశ వ్యాప్త ఉద్యమంను చేపట్టడం జరిగిందని వెల్లడించారు. డాక్టర్ అశోక్ తదితరులు పాల్గోన్నారు.

## ఎస్ఐ రాజారామును సన్మానించిన శాలివాహనులు

నల్లబెల్లి, అక్టోబర్ 17, ప్రభాతవార్త



నల్లబెల్లి ఎస్ఐ నార్లపురం రాజారామును సోమవారం శాలివాహన సంఘం నాయకులు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఆ సంఘం నాయకులు దూపాటి రవిప్రజాపతి, వడ్లూరి విష్ణు, సత్యం, మానుకొండ నాగరాజు, దేవేందర్, రవి, సురేందర్ పాల్గోన్నారు.

## పేదలకు ఉన్నత విద్యను అందించేందుకే

# గురుకులాల ఏర్పాటు

**-వేములపల్లి పౌండేషన్‌కు తమవంతు సహకారం-బస్టాండ్ ప్రారంభోత్సవంలో రాష్ట్ర మంత్రి గంగుల**






*చెన్నారావుపేట అక్టోబర్ 17 ప్రభాతవార్త*

రాష్ట్రంలో ఉన్నటువంటి పేద వర్గాల విద్యార్థులకు అందించేందుకే టీఆర్ఎస్ ప్రభుత్వం గురుకులాల ఏర్పాటుకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని రాష్ట్ర బీసీ సంక్షేమ,పౌర సరపరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు.మండలంలోని పాత ముగ్ధంపురం గ్రామంలో హెల్పింగ్ హ్యాండ్స్ పౌండేషన్ అధ్యక్షులు వేములపల్లి రాజు ఆద్వర్యంలో వేములపల్లి మొగిళి మెమోరియల్ పేర ప్రధానరహదారి చెంతనే ప్రయాణికుల సౌకర్యార్ధం నూతన బస్‌స్టాండ్‌ను ఏర్పాటు చేశారు.ఇందుకు ముఖ్యఅతిథిగా పాల్గొన్న రాష్ట్ర మంత్రి,నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డితో కలిసి బస్టాండును ప్రారంభించారు.అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాకే ముఖ్యమంత్రి కేసిఆర్ విద్యారంగానికి అధిక ప్రాధాన్యత ఇచ్చారన్నారు,గ్రామీణ ప్రాంతాల్లో సైతం బీసీ గురుకులాలను ఏర్పాటు చేసిన ఘనత ముఖ్యమంత్రికే దక్కుతుందన్నారు.ఇలాంటి అవకాశాలను పేద విద్యార్థులు వినియోగించుకోవాలన్నారు,కాగాఎలాంటి స్వార్థం లేకుండా పౌండేషన్ పేర బస్టాండ్ ఏర్పాటు చేయడం అభినంధనీయమని అన్నారు.రానున్న రోజుల్లో పౌండేషన్ మరిన్నిసేవ కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు.ఇలాంటి సమాజ సేవలను వెలకట్టలేమన్నారు.పౌండేషన్ పటిష్టానికి తమవంతు సహకారం ఎల్లాప్పుడు ఉంటుంద అన్నారు.ఈ సందర్భంగా నిర్వాహకులు ప్రజాప్రతినిధులు,రైస్ మిల్లర్ అసోసియోషన్ బాద్యులు మంత్రి,ఎమ్మెల్యేలకు శాల్వాలు కప్పి ఘనంగా సన్మానించారు.అనంతరం బస్టాండ్ కూడలిలో ఉన్నటువంటి స్వామి వివేకనంద విగ్రహానికి పూలమాల వేసి నివాళ్ళు అర్పించారు.పౌండేషన్ బాద్యులు వేములపల్లి రాజు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్‌లు సుంకరి లావణ్యా,ఎంపీపీ కళావతి,జెడ్పీటీసి పత్తినాయక్,టీఆర్ఎస్ మండల పార్టీ అద్యక్షులు నామాల సత్యనారాయణ,వైస్ ఎంపీపీ,మండల కన్వీనర్ కందికృష్ణారెడ్డి,జెడ్పీకోఆప్షన్ ఎండీ రఫి,తూటి శ్రీనివాస్,రామ్‌రెడి,కర్ణాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పోరాటాలకు మారుపేరు ఓంకార్

*నర్సంపేట అక్టోబర్ 17 ప్రభాతవార్త*

పదవులు ఉన్నా,లేకున్నా ప్రజలవెన్నంటే ఉన్న మద్దికాయ ఓంకార్ ప్రజాపోరాటాలకు మారుపేరుగా నిలిచాడని ఏఐకెఫ్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి పెద్దారపు రమేష్,ఎంసీపీఐయూ రాష్ట్ర కార్యదర్శి వర్గసభ్యులు కన్నం వెంకన్నలు అన్నారు.నర్సంపేట మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ మద్దికాయల ఓంకార్ 14 వర్ధంతి వేడుకలు ఎంసీపీఐయూ ఆధ్వర్యంలో నర్సంపేట పట్టణంలో సోమవారం ఘనంగా నిర్వహించారు.అంగడిసెంటర్‌లోని ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళ్ళు అర్పించారు.ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ అవినీతిని ఎండగడుతూ నీతి నిజాయితిగా నిలబడి పేద ప్రజలకు అండగా ఉన్నాడన్నారు.నాడు నర్సంపేట ప్రాంతంలో రైతాంగ పోరాటాలకు నాయకత్వం వహించి భూ సామ్య పెతంధారి వ్యవస్థను అడుకున్నాడని అన్నారు.నర్సంపేట నుండి అసెంబ్లీ దాక ఎమ్మెల్యేగా తనకంటూ ప్రత్యేకతను చాటుకున్నారని అన్నారు.అలాంటి మహోన్నతమైన వ్యక్తి ఆశయసాధనకోసం కృషి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో డివిజన్ కార్యదర్శి మహ్మద్‌రాజసాహెబ్,రాష్ట్ర కమిటీ సభ్యురాలు వంగల వాగసుద,డివిజన్ సహాయకార్యదర్శి కొత్తకొండ రాజమౌళి,కెశెట్టి సధానందం,దామ సాంబయ్య,హనుమాండ్ల రమేష్,బిందు,ఈర్ల రాజు,రతన్,జన్ను రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## ఓటు హక్కును వినియోగించుకున్న పీసీసీ సభ్యులు




*నర్సంపేట అక్టోబర్ 17 ప్రభాతవార్త*

నర్సంపేట నియోజకవర్గంకు చెందిన ఇద్దరు పీసీసీ సభ్యులైన సొంటి రెడ్డి రంజిత్‌రెడ్డి,పెండెం రామానందులు కాంగ్రెస్ ఎన్నికల్లో వినియోగించుకున్నారు.ఏఐసీసీ అధ్యక్ష ఎన్నికల ఓటింగ్ ప్రక్రియ సోమవారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో ఏర్పాటు చేశారు.ఇందుకుగాను నర్సంపేట మాజీ ఎమ్మెల్యే ఏఐసీసీ సభ్యుడు దొంతి మాధవరెడ్డి ప్రధానఅనుచరులైన ఇరువురు టీ పీసీసీ సభ్యులు ఎన్నికల్లో పాల్గొని తమ అమూల్యమైన ఓటును వేశారు.

## పీడీఎస్ బియ్యం పట్టివేత



*నర్సంపేట అక్టోబర్ 17 ప్రభాతవార్త*

మండలంలోని లక్నెపెల్లి గ్రామశివారు శ్రీరాజరాజేశ్వర రైస్ మిల్లులో అక్రమంగా నిల్వచేసిన 20 కిట్వాల పీడీఎస్ బియ్యం పట్టుకున్నట్లు ఎస్సై రవీందర్ తెలిపారు.అందిన సమాచారం మేరకు మిల్లులో తనిఖీలు చేయగా రేషన్ బియ్యం స్వాదీనం చుసుకోవడం జరిగిందన్నారు.వీటివిలువ సుమారు రూ.60 వేలు ఉంటుందన్నారు.ఇందుకు బాద్యుడైనమిల్లు యజమానిపై కేసు నమెదుచేపినలుట్లు తెలిపారు.




## శాస్త్రీయ విద్యా విధానానికి ఉద్యమాలు చేయాలి




*గుండాల, అక్టోబరు 17 ప్రభాతవార్త :*

విద్యా వ్యవస్థలో అందరిని సమానంగా చూసే శాస్త్రీయ విద్యా విధానం అమలుకై ఉద్యమాలు చేయాలని పిడిఎస్‌యు జిల్లా అధ్యక్షులు ఎ సాంబ అన్నారు. మండల కేంద్రంలో సోమవారం పిడిఎస్‌యు 22వ మండల మహాసభలో సాంబ ముఖ్య అథిధిగా పాల్గొని మాట్లాడుతూ విద్య నేటి సమాజంలో అందరికి కాకుండా కొంత మందికే దక్కుతుందని ఒక వ్యాపార వనరుగా మారిందని ఆరోపించారు. నూతన విద్యా విధానం పేరుతో కేంద్ర ప్రభుత్వం విద్యా వ్యవస్థను మార్చాలని చూస్తుందని అదే అమలైతే పెట్టుబడిదారీ, మతోన్మాద శక్తులు లాభపడతాయని అన్నారు. నూతన విద్యావిధానాన్ని రాష్ట్ర ప్రభుత్వాలు వ్యతిరేకించాలని ఇప్పటికే ప్రభుత్వ విద్యాసంస్థలు దెబ్బతిన్నాయని అన్నారు. విద్యా వ్యతిరేక విధానాలపై పోరాటాలు తీవ్రతరం చేయాలని అందరికి ఆమోదయోగ్యమైన శాస్త్రీయ విద్యా సాధనకై ఉద్యమాలు ఉధృతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో జె గణేశ్, డి ప్రణయ్, రణదీప్, రిశిత, ప్రియ, పవన్, అంజలి తదితరులు పాల్గొన్నారు.

## బాధితకుటుంబానికి ఎమ్మెల్యే పరామార్శ



*చెన్నారావుపేట అక్టోబర్ 17 ప్రభాతవార్త*

మండల కేంద్రం చెన్నారావుపేటలో బధితకుంటుంబాన్ని నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి పరామార్శంచారు.అక్కల్‌చెడ గ్రామశివారు కట్టయ్యపల్లెకు చెందిన అర్ఎంపీ వైద్యుడు కోరె రమేష్ తల్లి వినోద ఆదివారం రాత్రి అనారోగ్యంతో మృతి చెందింది.ఈ మేరకు విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే అక్కడికి చేరుకొని బాధిత కుటుంబాన్ని పరామార్శించారు.వీరివెంట టీఆర్ఎస్ మండల కన్వీనర్ కృష్ణారెడ్డి,గ్రామ సర్పంచ్ కుండె మల్లయ్య,జెడ్పీ కోఆప్షన్ రఫి,రామ్‌రెడ్డి, సాంబయ్య, మల్లయ్య,కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.అలాగే బాదిత కుటుంబాన్ని కాంగ్రెస్ మండపార్టీ అధ్యక్షులు భూక్య గోపాల్‌నాయక్, సర్పంచ్ తూటి పావని,గ్రామపార్టీ అధ్యక్షులు రాజేందర్,ఉపసర్పంచ్ వీరన్న,సారయ్య తదితరులు పాల్గొన్నారు.

## రూ.లక్ష ఋణమాఫీ వర్తింప చేయాలంటూ కమీషనర్‌కు వినతి

*చెన్నారావుపేట అక్టోబర్ 17 ప్రభాతవార్త*

రైతులకు సంభందించిన ఋణాలు లక్ష వరకు మాఫీ అయ్యేల చూడాలంటూ చెన్నారావుపేట సొసైటి ఛైర్యన్ ముద్దసాని సత్యనారాయణరెడ్డి డైరెక్టర్ మజ్జిగ రాంబాబులు వ్యవసాయశాఖ కమీషనర్ రఘునంధన్‌రావుకు వినవించుకున్నారు.ఈ మేరకు హైదరాబాద్‌లోని సెక్రెటరీయోట్ కార్యాలయంలో సోమవారం కమీషనర్‌ను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు,ఋణమాఫీ ఆలస్యం కావడంవల్ల రైతులు ఎలా ఇబ్బందులు పడుతున్నారో కమీషనర్‌కు వివరించారు.ఇప్పటికే ఋణమాఫీ రూ.50 వేల వరకు ఇవ్వడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు.రూ.75వేల నుండి లక్ష వరకు ఋణమాఫీ జరిగేలా చర్యలు తీసుకోవాలని కమీషనర్‌ను వేడుకున్నారు.

# ఎలైవ్ యూత్ ఫౌండేషన్ అన్నదానం

*అశ్వారావుపేట రూరల్, (ప్రభాతవార్త):*
ఎలైవ్ యూత్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిరాశ్రయులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అశ్వారావుపేట, దమ్మపేట, వినాయకపురం పరిసర ప్రాంతాల్లో యాచకులకు, వృద్ధులకు, ఆశ్రయం లేని వారికి ఆహార పొట్లాలను అందజేశారు. అదే విధంగా స్థానిక ప్రభుత్వ వైద్యశాలలోని రోగులకు బ్రెడ్డు, పాలు పంపిణీ చేశారు. హైద్రాబాద్‌కు చెందిన పి అఖిల్ సహకారంతో ఈ సేవా కార్యక్రమ



నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్ఐ చల్లా అరుణ, ఫౌండేషన్ అధ్యక్షులు



సిహెచ్ అశోక్‌బాబు, శ్రీనివాస్, గోవర్ధన్, రెహ్మద్, సాయి తేజ తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటికి వైఎస్ఆర్ టిపి కార్యక్రమంలో

## వైఎస్ఆర్ సంక్షేమ పాలనను సాధిద్దాం

*కామేపల్లి, అక్టోబర్ 17 (ప్రభాతవార్త):*



వైఎస్ఆర్ సంక్షేమ పాలన సాధిద్దామని... తద్వారా బంగారు భవిష్యత్తుకు బాటలు వేద్దామని వైఎస్ఆర్ టీపీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు లక్కినేని సుధీర్‌బాబు, ఉమ్మడి జిల్లా అధ్యక్షురాలు,రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు గడిపల్లి కవిత, మహబూబాబాద్ జిల్లా అధ్యక్షురాలు, ఇల్లందు నియోజకవర్గ ఇన్‌చార్జీ బానోత్ సుజాత మంగీలాల్ సోమవారం అన్నారు.మండల కేంద్రమైన కామేపల్లి బస్టాండ్ సెంటర్‌లో నూతనంగా





ఏర్పాటు చేసిన పార్టీ మండల కార్యాలయాన్ని లాంఛనంగా ప్రారంభించారు.పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు.ఇంటింటికి వెళ్ళి వైఎస్ఆర్ టీపీ పై ప్రజలకు అవగాహన కల్పించారు. గ్రామ పురవీధుల్లో వేలతాళాలు, డప్పు వాయిద్యాలతో కోలాహలంగా పండుగ వాతావరణంలో భారీ ర్యాలీ నిర్వహించారు.అనంతరం జరిగిన సభలో వారు ప్రసంగించారు.వైఎస్ రాజశేఖర్‌రెడ్డి సంక్షేమ పాలన వైఎస్ఆర్టీ టీపీ తోనే సాధ్యమని స్పష్టం చేశారు.ఇంటింటికి, గడపగడపకు సంక్షేమ పాలనను అందించడమే తమ పార్టీ లక్ష్యమన్నారు.తెలంగాణకు సిరులుపంచిన మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అన్నారు. ప్రజా సంక్షేమానికి నిలువెత్తు రూపం అని స్పష్టం చేశారు.టీఆర్ఎస్ ప్రభుత్వం హాయాంలో ప్రజలకు అడుగడుగునా అన్యాయమే జరుగుతుందన్నారు.రైతు ఆత్మహత్యలు కూడా ఆగడం లేదన్నారు.మోసం చేయని వర్గం లేదన్నారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిరుద్యోగులను పట్టించుకోవడం లేదని విమర్శించారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు రెడబోతు సత్తిరెడ్డి, మండల నాయకులు షేక్ ఫయాజ్ అహ్మద్, సోషల్ మీడియా కన్వీనర్ గుండ్ల రమేష్, నాయకులు ఆంగోత్ బాలాజీనాయక్,రాంబాయి, రామ, వెంకటనర్సమ్మ, బిల్లు నాయక్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు మద్దెల ప్రసాద్, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు ఇస్లావత్ రాంబాబు నాయక్, వైఎస్ఆర్ అభిమానులు భారీగా పాల్గొన్నారు.తొలుత దివంగత సీఎం వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించి గడపగడపకు వైఎస్ఆర్ టీపీ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.అట్టి కార్యక్రమానికి పార్టీ శ్రేణులు, వైఎస్ఆర్ అభిమానులతో పాటు, స్థానికుల నుండి అపూర్వ స్పందన లభించింది.

## విద్యతోనే విద్యార్థులకు భవిష్యత్తు

*కురవి, అక్టోబర్ 17, (ప్రభాతవార్త):*
సమాజంలో విద్యార్థుల భవిష్యత్తు విద్యతోనే సాధ్యమని స్ఫూర్తి సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షులు రామసహాయం శ్రీధర్ రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని కాంపెల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఎన్ఎంఎంఎస్ ఉచిత పుస్తకాలు పంపిణీ చేశారు.

## జిల్లా కలెక్టర్‌కు పేటమాలపల్లి వాసుల వినతి



*అశ్వారావుపేట రూరల్, అక్టోబర్ 17 (ప్రభాతవార్త):*
అశ్వారావుపేట పట్టణ సమీప పేటమాలపల్లి వాసులు తమ భూముల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సోమవారం జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. పేటమాలపల్లికి చెందిన 70 మంది రైతులు కలెక్టర్ అనుదీప్ ఆధ్వర్యంలో జరుగుతున్న గ్రీవెన్స్ డేలో అశ్వారావుపేట రెవెన్యూలోని 911 సర్వే నెంబర్‌లో గల భూములు అటవీ భూములు కాదని తరతరాలుగా తాత ముత్తాతల నుండి సేద్యం చేసుకుంటున్నామని మావి అసైన్డ్ భూములు అని తగిన ఆధారాలతో కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. దయచేసి మా సమస్యలను పరిష్కరించాలని కోరారు. రైతుల సమస్యలు విన్న కలెక్టర్ ఉన్నతాధికారులకు గ్రామస్థుల భూ సమస్య పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు అల్లాడి రామారావు, బూసి పాండు, అల్లాడి గోపి, మందపాటి జగదీష్, కేదాసి మంగరాజు, అల్లాడి నాగరాజు, గెద్దా బాబూరావు, నందికోల కాంతారావు తదితరులు పాల్గొన్నారు.

### పామాయిల్ రైతులకు విజ్ఞప్తి

## రెండు రోజుల పాటు గెలలు తీసుకురావద్దు

*దమ్మపేట, అక్టోబర్ 17 (ప్రభాతవార్త):*
సామర్థ్యానికి మించి పామాయిల్ గెలలు వస్తున్న నేపథ్యంలో రెండు రోజుల పాటు కర్మాగారాలకు పామాయిల్ గెలలు తీసుకురావద్దని కర్మాగార యాజమాన్యం రైతులకు సోమవారం ఓ ప్రకటనలో విజ్ఞప్తి చేసింది. దమ్మపేట, అశ్వారావుపేట పామాయిల్ కర్మాగారాలకు సామర్థ్యానికి మించి గెలలు వస్తున్న నేపథ్యంలో 19,20 తేదీలలో అనగా బుధవారం, గురువారం రోజుల్లో రైతులు కర్మాగారాలకు గెలలు తీసుకురావద్దని అన్నారు. కావున రైతు సోదరులు గమనించి శుక్రవారం అనగా 21వ తేదీన యధావిధిగా రెండు ఫ్యాక్టరీలకు గెలలు తీసుకురావచ్చని తెలిపారు.

## మునుగోడులో బిజెపి గెలుపు ఖాయం



*తొర్రూరు, అక్టోబర్ 17, (ప్రభాతవార్త):*
మునుగోడులో బిజెపి జెండా ఎగురవేయడం ఖాయమని పాలకుర్తి నియోజకవర్గ బిజెపి ఇంచార్జి పెదగాని సోమయ్య అన్నారు. సోమవారం డివిజన్ కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో పట్టణాధ్యక్షులు పల్లె కుమార్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మునుగోడులో జరుగుతున్న ఉప ఎన్నికల్లో బిజెపి అభ్యర్థి కోమటిరెడ్డి వెంకటరెడ్డి వైపు నియోజక వర్గ ప్రజలున్నారని రాష్ట్ర ప్రజలంతా చర్చించుకుంటున్నారన్నారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి పార్టీ అధికారం చేపట్టడం ఖాయమని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు పరిపాటి రామ్మోహన్ రెడ్డి, పూసల శ్రీమాన్, రాయపురం రాజ్‌కుమార్, కాగు నవీన్, నూకల నవీన్, పాల్గొన్నారు.




## మోడీ చిత్రపటానికి పాలాభిషేకం



*దమ్మపేట, అక్టోబర్ 17 (ప్రభాతవార్త):*
దమ్మపేట మండల భారతీయ జనతాపార్టీ ఆధ్వర్యంలో సోమవారం ప్రధాని మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. బిజెపి ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన పిఎం కిసాన్ సమ్మాన్ నిధులు రైతాంగ, రైతుల ఖాతాల్లో రూ.2వేల రూపాయలు జమ అవుతున్న నేపథ్యంలో మండల కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో పిఎం మోడీకి కృతజ్ఞతలు తెలుపుతూ రైతుల ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా అధ్యక్షులు చెన్నూర్ రామారావు, బిజెపి మండల అధ్యక్షులు దారా నాగేశ్వరరావు, అసెంబ్లీ కన్వీనర్ గొట్టిపూళ్ళ దుర్గా శ్రీనివాస్, ఉడతనేని విశ్వేశ్వరరావు, లక్ష్మణరావు, చంద్రశేఖర్, డాక్టర్ బాలాజీ, చందు, మల్లిఖార్జున, ప్రసాద్, గంగరాజు, నాగరాజు, రమేష్, నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.

## ఏఐసిసి అధ్యక్ష ఎన్నికల్లో పాల్గొన్న నాగమణి

*దమ్మపేట, అక్టోబర్ 17 (ప్రభాతవార్త):*



హైద్రాబాద్ జరిగిన ఏఐసిసి అధ్యక్షుని ఎన్నికల్లో అశ్వారావుపేట నియోజకవర్గం నుండి టిపిసిసి మెంబర్ సున్నం నాగమణి పాల్గొని ఓటు హక్కు వినియోగించుకున్నారు. గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన పోలింగ్ బూత్‌లో పాల్గొని ఓటుహక్కు వినియోగించుకున్నారు. ఏఐసిసి అధ్యక్షునికి ఓటు వేయడం చాలా సంతోషంగా ఉందని ఈ సందర్భంగా నాగమణి పేర్కొన్నారు.

## పామాయిల్ కర్మాగారాలను సందర్శించిన ఆయిల్‌ఫెడ్ జనరల్ సీనియర్ మేనేజర్

*అశ్వారావుపేట అర్బన్, అక్టోబర్ 17(ప్రభాతవార్త):*



ఆయిల్‌ఫెడ్ జనరల్ సీనియర్ మేనేజర్ సుధాకర్‌రెడ్డి సోమవారం నియోజకవర్గంలో పర్యటించి అశ్వారావుపేట, దమ్మపేట పామాయిల్ కర్మాగారాలను సందర్శించారు. అశ్వారావుపేట పామాయిల్ కర్మాగారంలో పవర్‌ప్లాంట్ ఏర్పాటు చేసేందుకు గాను పరిశీలించారు. అదే విధంగా మరొక కొత్త పామాయిల్ కర్మాగారం ఏర్పాటు చేయుటకు గాను కర్మాగారం పక్కన గల స్థలాన్ని పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మరో పామాయిల్ ఫ్యాక్టరీ ఏర్పాటుకు స్థలాన్ని పరిశీలించడం జరిగిందని అన్నారు. దీంతో రైతులు పడుతున్న ఇబ్బందులు త్వరలోనే తొలగిపోతాయని పేర్కొన్నారు. కర్మాగారం వద్ద ట్రాక్టర్ డ్రైవర్లు కూర్చోడానికి బల్లలు, షెడ్డు, నీటి సదుపాయం కల్పించడంతో పాటు రైతులకు ఎఫ్‌కోడ్ విషయంలో సమస్యలు కూడా పరిష్కారం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కర్మాగార మేనేజర్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## క్రీడలను సద్వినియోగం చేసుకోండి

*గార్ల, అక్టోబర్17 (ప్రభాతవార్త):*
ఈనెల21న పోలీస్ అమరవీరుల దినోత్సవాన్ని పురస్కరించుకొని పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో ఈనెల19న మండల పరిధి మర్రిగూడెం గ్రామంలోని శ్రీవేంకటేశ్వరస్వామి మినిస్టేడియంలో నిర్వహించనున్న క్రీడలను ఆసక్తిగల క్రీడాకారులు సద్వినియోగం చేసుకొని క్రీడలను విజయవంతం చేయాలని ఎస్సై బాణోత్ వెంకన్న సోమవారం ఒక ప్రకటనలో కోరారు. మండలస్థాయి కబడ్డీ, వాలీబాల్ పోటీలలో ఆసక్తిగల క్రీడాకారులు తమ పేర్లను స్థానిక పోలీస్‌స్టేషన్‌లో నమోదు చేసుకోవాలని పేర్కొన్నారు.

# ప్రాణం మీదకు తెచ్చిన ఈత సరదా

**-గాలింపు చర్యలలో లభించిన యువకుడి మృతదేహం-కన్నీరుమున్నీరైన కుటుంబసభ్యులు-గజ ఈతగాళ్ల సహకారంతో గాలింపు చర్యలు**

*కారేపల్లి, ప్రభాతవార్త, అక్టోబర్ 17*

సింగరేణి మండలం గాదెపాడు పంచాయతీ పరిదిలోని నల్లకుంట చెరువులో ఈతకోసం వెళ్లిన యువకుడు మేకల వెంకటేశ్ (22) ఆదివారం గల్లంతు కాగా గాలింపు చర్యల్లో బాగంగా సోమవారం గజ ఈతగాళ్ల సహకారంతో గాలింపు చర్యలు జరపగా యువకుడి మృతదేహం లభించింది. గాదెపాడుకు చెందిన మేకల వెంకటేష్ జెసిబి డ్రైవర్‌గా పనిచేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నాడు. గ్రామంలోని స్నేహితులతో సరదాగా ఈతకు తరచూ వెళుతుండేవాడు ఈ క్రమంలో ఆదివారం మధ్నాహ్నాం గాదెపాడు పంచాయతీలోని నల్లకుంట చెరువులో చేపలకోసం ఉపయోగించే నాటుపడవతో చెరువులోకి వెళ్లాడు. అక్కడినుండి దూకి ఈత కొడుతున్న క్రమంలో తోటివారు బయటకు రాగా అతను తిరిగి రాలేదు. దీంతో భయాందోళనలకు గురైన స్నేహితులు



గ్రామస్తులకు తెలపటంతో గాలింపు చర్యలు చేపట్టారు. ఆదివారం సాయంత్రం 20 గంటల పాటు విస్తృతంగా యువకుడి ఆచూకి కోసం ప్రయత్నించినా ఫలితం లభించలేదు. దీంతో ఖమ్మం నుండి 10 మంది గజ ఈతగాళ్లను రప్పించి వారి సహకారంతో చెరువు అంతా వల వేసి గాలించకగా వలకు మృతదేహం చిక్కింది. నాటు పడవలో వారు ఆ మృతదేహాన్ని తీసుకవచ్చారు. ఈ క్రమంలో చెరువు వద్ద కుటుంబసభ్యుల రోదనలు చూపరులను కంటతడిపెట్టించింది. తల్లిదండ్రులు కన్నీరుమున్నీరుగా ఏడుస్తున్న తీరు హృదయవిదారకంగా మారింది. వెంకటేష్ తండ్రి



శ్రీను కూలిపనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్న క్రమంలో తండ్రికి తోడుగా కుటుంబానికి సహకరిస్తున్న వెంకటేష్ ఆకస్మిక మృతితో గ్రామంలో విషాదచాయులు అలుముకున్నాయి. కారేపల్లి సిఐ ఆరీఫ్ ఆలీఖాన్, ఎస్ఐ కుశకుమార్‌తో పాటు పోలీసుసిబ్బంది పర్యవేక్షణలో గాలింపు చర్యలు నిర్వహించారు. మృతదేహం కుళ్లిపోవడంతో వైద్యులు అక్కడే శవపరీక్ష నిర్వహించి కుటుంబసభ్యులకు అప్పగించారు. తల్లిదండ్రులు ఇచ్చిన పిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# సామాజిక సేవను అలవరచుకోవాలి: డాక్టర్ కాపా

*వైరా,అక్టోబర్17,ప్రభాతవార్త:*

సమాజంలోని ప్రతిఒక్కరూ సామాజిక స్పృహను అలవరచుకొని సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించాలని జిల్లా మాజీ గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ పిలుపునిచ్చారు. వైరా వాసవి కళ్యాణ మండపంలో లయన్స్‌క్లబ్ అధ్యక్షులు చింతోజు నాగేశ్వరరావు, సీత మనువరాలు చింతోజు రాకేష్, మౌనిక దంపతుల కూతురు ఎతిక్ష పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసిన అనంతరం మురళీకృష్ణ మాట్లాడుతూ సమాజంలో సేవా కార్యక్రమాల్లో వైరా లయన్స్‌క్లబ్ దిశదిశలా వ్యాప్తి చెందిందని, తద్వారా ఎంతోమంది నిరుపేదలను, అభాగ్యులను ఆదుకుందని తెలిపారు. రాబోయే కాలంలో పర్మినెంట్ ప్రాజెక్టులు చేపడతామని అన్నారు. ఇప్పటివరకు దాదాపు 100కు పైగా





కుట్టుమిషన్లు ధాతల సహకారంతో అవసరమైన నిరుపేదలకు అందించామని తెలిపారు. సేవా కార్యక్రమాలు చేసినప్పుడే ప్రజల్లో మంచి గుర్తింపు ఉంటుందని, దీని ద్వారా మానసిక ప్రశాంతత, సంతృప్తి ఏర్పడుతుందని అన్నారు. అనంతరం చేపల కాలనీకి చెందిన షేక్ హసీనాకు కుట్టుమిషన్‌ను అందించారు. ఈ కార్యక్రమలో క్లబ్ సెక్రటరీ రాయపూడి వెంకటేష్, జోన్ చైర్మన్ లగడపాటి ప్రభాకర్, జిల్లా సెక్రటరీ కమ్యూనిటీ సర్వీసెస్ నంబూరు మధు, సభ్యులు మిట్టపల్లి సత్యంబాబు, కొణతాలపల్లి సుబ్బారావు, నూకల శ్రీనివాసరావు, ఏపూరి రాజారావు, అబ్బూరి రమేష్, చింతలపూడి వెంకటేశ్వరరావు, డాక్టర్ కోటయ్య, పెనుగొండ ఉపేందర్‌రావు, రామకృష్ణ, వనమా వెంకటేష్, జగన్, కొల్లా రాంబాబు, హనుమాయమ్మ, వాసవి, కాటేపల్లి రామక్రిష్ణ, నంబూరి శ్రీనివాసరావు, ఏడునూతల బుచ్చిరామారావు తదితరులు పాల్గొన్నారు.

# అధికారపార్టీ నాయకుల అండదండలతోనే అక్రమాలు

*వైరా,అక్టోబర్17,ప్రభాతవార్త:*

భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ప్రభుత్వ భూములు అన్యాక్రాంతంపై పోరులో భాగంగా వైరాలో ఉన్న ప్రభుత్వ భూములు ఆక్రమణకు గురవుతున్న ప్రదేశాలను సందర్శించి వైరా బిజెపి టౌన్ అధ్యక్షులు ఏలే భద్రయ్య ఆధ్వర్యంలో తహశీల్దార్‌కి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్బంగా వైరా అసెంబ్లీ నియోజకవర్గ కన్వీనర్ నెల్లూరి కోటేశ్వరరావు మాట్లాడుతూ వైరాలో టిఆర్ఎస్ పార్టీ కనుసన్నలలో, అధికారుల అండదండలతో ప్రభుత్వ భూములను ఆక్రమించుకొని రిజిస్ట్రేషన్లు చేయించుకుంటున్నారని, అలాంటి వారిని గుర్తించి భూములను పరిరక్షించవలసిందిగా కోరుతూ గతంలో విశ్వహిందూ పరిషత్‌కు కేటాయించిన భూమిని సైతం ఆక్రమించుకొని రిజిస్ట్రేషన్లు చేయించుకోవడం జరుగుతుందని, కావున అధికారులు దీనిని గమనించి అట్టి వారిపై



చర్యలు తీసుకోవాల్సిందిగా విన్నవించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు దుద్దుకూరి కార్తీక్, ప్రవీణ్, వైరా రూరల్, మండల అధ్యక్షులు కోసూరి గోపాలకృష్ణ, కొణిజర్ల మండల అధ్యక్షులు తుప్పటి మల్లికార్జున్, వైరా టౌన్ జనరల్ సెక్రటరీ మనుబోలు వెంకటకృష్ణ, పాపగంటి నరేష్, వాంకుడోత్ శ్రీను నాయక్, గడసందుల వినోద్, వైరా రూరల్ ప్రధాన కార్యదర్శి దోసపాటి కళ్యాణ్, కనమర్లపూడి వెంకటరామయ్య, ఎస్టీ మోర్చా ప్రధాన కార్యదర్శి భూక్యా నరేష్, బానోతు శ్రీకాంత్, బానోతు నాగరాజు, బానోతు నరేష్, ధనావత్, బానోతు రవి తదితరులు పాల్గొన్నారు.

## మైనార్టీ పాఠశాలలో దరఖాస్తులకు ఆహ్వానం

మహబూబాబాద్ ్ర ఃజిల్లాలోని మైనార్టీ గురుకుల పాఠశాలలో 2022-23 విద్యా సంవత్సరానికి గాను బాలబాలికల ప్రవేశాల కొరకు విద్యార్థినీ విద్యార్థులు ధరఖాస్తులు చేసుకోవాలని జిల్లా మైనార్టీ సంక్షేమాధికారి బి. శ్రీనివాసరావు సోమవారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. పూర్తి వివరాల కోసం తొర్రూరు ప్రిన్సిపల్ ఫోన్ నెం.79950 57928, కురవి ప్రిన్సిపల్ సెల్ నెం.95509 50343, మహబూబాబాద్ ప్రిన్సిపల్ సెల్ నెం.73311 70852 సంప్రదించాలని కోరారు.




## మాతా శిశు ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలి

*కారేపల్లి, ప్రభాతవార్త, అక్టోబర్ 17*



మాతా శిశు ఆరోగ్యంపై వైద్యసిబ్బంది దృష్టి సారించాలని ఎంసిహెచ్ పివో డాక్టర్ సైదులు అన్నారు. సోమవారం సింగరేణి ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని సందర్శించి గర్భిణీలకు, బాలింతలకు చిన్నపిల్లలకు అందుతున్న వైద్యసేవలపై ఆరా తీసారు. మండల వైద్యాదికారి యాసా హన మ్ంతరావు పర్యవేక్షణలో సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు. ప్రధానంగా గ్రామీణ ప్రాంతాలలో గర్భిణీలకు అందుతున్న వైద్య సేవల వివరాలు, ఇతర అంశాలపై సమీక్షించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ 12 వారాలకు గర్భిణీలకు రిజిస్ట్రేషన్‌చేయాలన్నారు. ప్రసవం అయ్యే లోపు వారికి అందాల్సిన సేవలన్నీ అందుతున్నాయా లేదా అని చూడాల్సిన బాద్యత మనపై ఉందన్నారు వైద్యం విషయంలో నిర్లక్ష్యం వహించరాదని సిబ్బందికి సూచించారు గర్భిణీలకు రక్తహీనత లేకుండా చూడడంతోపాటు వారి ఆరోగ్యపరిసి ్తతులను ఎప్పటికపుడు సమీక్షించాలన్నారు. అదేవిధంగా అబార్షన్‌లను నివారించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్‌ఓ భద్రయ్య, పిహెచ్‌ఎన్ సుధారాణి,సూపర్వైజర్లు సూర్యం, పద్మావతి, విజయకుమారి, జ్యోతి, ఎఎన్‌ఎంలు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి బియ్యం వితరణ



*కారేపల్లి, ప్రభాతవార్త, అక్టోబర్ 17*

సింగరేణి మండలం అప్పాయిగూడెం పంచాయతీ బీక్యాతండాకు చెందిన మాలోతు బద్రు చనిపోవడంతో ఆ కుటుంబానికి పిఎస్ఆర్ యూత్ నాయకులు సాపావట్ నాగులు సోమవారం బియ్యాన్ని వితరణగా అందజేసారు. మాజీ ఎంపి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదేశాల మేరకు ఆ కుటుంబానికి తనవంతు సహకారాన్ని అందజేస్తున్నామన్నారు ఈ కార్యక్రమంలో వాంకుడోతు లక్కునాయక్, మల్సూర్,భూక్యా సుక్యా శ్రీను, సంజు, పాల్గొన్నారు.

## మునుగోడులో బిజెపి జెండా ఎగురవేయడం ఖాయం

*తొర్రూరు, అక్టోబర్ 17, ప్రభాతవార్తః*

మునుగోడులో బిజెపి జెండా ఎగురవేయడం ఖాయమని పాలకుర్తి నియోజకవర్గ బిజెపి ఇంచార్జి పెదగాని సోమయ్య అన్నారు. సోమవారం డివిజన్ కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో పట్టణాధ్యక్షులు పల్లె కుమార్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. అ మునుగోడులో జరుగుతున్న ఉప ఎన్నికల్లో బిజెపి అభ్యర్ధి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి వైపు నియోజక వర్గ ప్రజలున్నారని రాష్ట్ర ప్రజలంతా చర్చించుకుంటున్నారన్నారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి పార్టీ అధికారం చేపట్టడం ఖాయమని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు పరిపాటి రామ్మోహన్ రెడ్డి, పూసల శ్రీమాన్, రాయపురం రాజ్‌కుమార్, కాగు నవీన్, నూకల నవీన్, తదితరులు పాల్గొన్నారు.

## పోడు భూములను సర్వే చేసిన కార్యదర్శి

*తల్లాడ, ప్రభాతవార్త, అక్టోబర్ 17*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పోడు భూములను సర్వే చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేసిన నేపథ్యంలో సోమవారం తల్లాడ మండలంలోని అన్నారుగూడెం గ్రామంలో రైతుల పోడు భూములను పంచాయతీ కార్యదర్శి వేణు సర్వే చేసారు. ఈ గ్రామంలో ఉన్న రైతుల భూములు అధికంగా గోపాలపేట, వెంకటగిరి గ్రామాల సరిహద్దు ప్రాంతాల్లో ఉండటంతో అక్కడికి వెళ్లి రైతుల భూములను సర్వేచేసారు. ఎవరెవరికి ఎంత భూమి ఉందనే దానిపై సర్వే చేపట్టి వివరాలను ఉన్నతాధికారులకు ఇవ్వనున్నారు. గత వారం రోజుల నుండి ఈ భూ సర్వే కొనసాగుతుంది. ఈ కార్యక్రమంలో ఆయన వెంట పంచాయతీ సిబ్బంది, పోడు రైతులు



పాల్గొన్నారు.

## గ్రామ సభల ద్వారా పోడు భూములకు పట్టాలివ్వాలి

**- తులారం ప్రాజెక్టు పూర్తి చేసి త్రాగునీరు అందించాలి**

*మహబూబాబాద్ రూరల్, అక్టోబర్ 17, ప్రభాతవార్త:*

రాష్ట్ర ప్రభుత్వం భూస్వాములకే రైతు బంధు ఇస్తుందని కౌలు రైతులను ఆదుకోవడంలో విఫలమైందని, ఇటీవల ప్రభుత్వం చేపడుతున్న పోడు భూముల సర్వేలను పారదర్శకంగా నిర్వహించి గ్రామ సభల ద్వారా అర్హులైన పోడు రైతులకు పట్టాలివ్వాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి శెట్టి వెంకన్న అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని సిపిఎం పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ మహబూబాబాద్ ప్రాంతానికి పూర్తి స్థాయిలో త్రాగునీరు, సాగునీరు అందాలంటే తులారం ప్రాజెక్టును పునర్నిర్మాణం చేపట్టి, అధిక వర్షాల కారణంగా పంట నష్టపోయిన రైతులకు నష్ట పరిహారం ఇవ్వాలని, కౌలురైతులకు కూడా బ్యాంకులో ఋణాలు ఇచ్చి ఋణమాఫీ చేయాలని వ్యవసాయ రంగంపై ప్రభుత్వం చిన్న చూపు



చూస్తుందన్నారు. ముఖ్యంగా కోతుల బెడద వలన రైతులు పంట సాగు చేయలేకపోతున్నారని ప్రభుత్వం అటవీ శాఖ ద్వారా తగు చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ జిల్లా అధ్యక్షులు గుణిగంటి రాజన్న, నాయకులు బొబ్బ వెంకట్ రెడ్డి, నల్లపు సుధాకర్, పాపారావు, తదితరులు పాల్గొన్నారు.

## తప్పుడు కుల ధృవీకరణ పత్రాలతో ఉద్యోగాలు

*మహబూబాబాద్, అక్టోబర్ 17, ప్రభాతవార్త:*

జిల్లాలో తప్పుడు కుల ధృవీకరణ పత్రాలతో ఉద్యోగాలు చేస్తున్న ముదిరాజులపై చర్యలు తీసుకోవాలని గంగపుత్ర యువజన సంఘం అధ్యక్షులు దేశబోయిన రాధాకృష్ణ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని సంఘ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ కుల ధృవీకరణ పత్రాలు జారీ చేసే రెవెన్యూ అధికారులు సరైన విచారణ జరిపించి ఇవ్వాలని రిజర్వేషన్లు మార్పు విషయంలో ఇటీవల సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు తమకు అనుకూలంగా వచ్చిందంటూ ముదిరాజులు అసత్య ప్రచారం చేస్తున్నారన్నారు. గంగపుత్రులు ఎవరూ మనస్థాపానికి గురి కావద్దని ఇటీవల ప్రభుత్వం పోలీస్ శాఖలో నూతన ఉద్యోగాలలో చేరిన బిసి-డి గ్రూపుకు చెందిన ముదిరాజులు బిసి-ఎ గ్రూపులోని గంగపుత్ర కులం పేరుతో తప్పుడు కుల



ధృవీకరణ పత్రాలు సృష్టించి ఉద్యోగాలలో చేరారని తెలిపారు. దీనిపై ప్రభుత్వం విచారణ చేసి చర్యలు తీసుకోవాలని డిమాండు చేశారు. ఈ కార్యక్రమంలో చుక్కల ఉపేందర్, నాగరాజు, శ్రీకాంత్, సంతోష్, నరేష్, ఉపేందర్, నరేందర్, సతీష్, సునీల్, రాజు, రాజేంద్రప్రసాద్, పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆదేశాలతో పోడు భూములపై సర్వే

**- ఏళ్ల తరబడి సాగులో ఉన్న రైతులకు న్యాయం జరిగేనా**

**- రాజకీయ పలుకుబడి ఉన్నవారికే భూమి దక్కుతుందా?**

**- అధికారుల సర్వే ఎటువైపు దారితీస్తుందో పోడు రైతుల ఆందోళన**

*మహబూబాబాద్, అక్టోబర్ 17, ప్రభాతవార్త:*

ఇటీవల ప్రభుత్వం పోడు భూములపై సమగ్ర విచారణ చేసి ఆ నివేదిక ద్వారా పోడు సాగుచేసుకుంటున్న రైతులకు న్యాయం చేసే విధంగా ఉండాలని ఆదేశాలివ్వగా అందుకనుగుణంగా గతకొన్ని రోజుల నుండి జిల్లాలో ముఖ్యంగా ఏజెన్సీ ప్రాంతంలో పోడు భూములపై అధికారుల సర్వే ముమ్మురం చేశారు. దానిలో భాగంగానే మండలంలోని నడివాడ, కంబాలపల్లి, గడ్డిగూడెం తండా ప్రాంతాలలో ఉన్న పోడు భూములపై సర్వే చేపట్టారు. దీంతో రైతులు మాట్లాడుతూ అనేక సంవత్సరాల నుండి ఈ ప్రాంతంలోనే పోడు భూములను నమ్ముకొని వ్యవసాయం చేసుకుంటున్నామని, నిజమైన పోడు రైతులకు న్యాయం జరగాలంటే రాజకీయ పలుకుబడి ఉన్నవారి ఒత్తిడులకు తలొగ్గకుండా సర్వే చేపట్టి పట్టాలివ్వాలని రైతులు కోరుతున్నారు.



## బ్రిడ్జినిర్మాణం ద్వారా రైల్వేలైన్ ఏర్పాటు చేయాలి

*గార్ల, అక్టోబర్17 ప్రభాతవార్త:*

రైల్వే మూడవ లైన్ నిర్మాణంలో భాగంగా మండల పరిధిలోని మద్దివంచ గ్రామంలోని ఊరచెరువు మీదుగా సర్వేచేపట్టిన రైల్వే అధికారులు చెరువుపై రైల్వే ఓవర్‌బ్రిడ్జి నిర్మాణం చేపట్టి మూడవ లైన్ ఏర్పాటు చేయాలని సిపిఐ రాష్ట్రసమితి సభ్యులు కట్టెబోయిన శ్రీనివాస్ డిమాండ్ చేశారు. మద్దివంచ ఊరచెరువు మీదుగా ఓవర్‌బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని రైతులతో కలిసి సోమవారం తహశీల్దార్ రాముకు వినతి పత్రం అందించి కోరారు. గ్రామంలోని 70ఎకరాల విస్తీర్ణంలో ఊరచెరువు ఉందని, దీని ఆయకట్టు కింద రైతు 200ఎకరాల భూమి సాగుచేసుకుంటున్నారని, చెరువు మీదుగా బ్రిడ్జినిర్మాణం చేయకుండా రైల్వేలైన్ నిర్మాణం చేపడితే రైతులు మరింత నష్టపోయే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామంలోని రైతులు పంటలు పండించుకునేందుకు సాగునీరం దిస్తున్న చెరువును కాపాడాలని, మూడవరైల్వే లైన్ నిర్మాణం కోసం బ్రిడ్జినిర్మాణం చేపట్టి ఏర్పాటు చేసి సాగురైతులను కాపాడాలని కోరారు.

# సత్తుపల్లి వార్త

## బెస్ట్ కరస్పాండెంట్‌గా ఇస్మాయిల్‌కు అవార్డు



*కల్లూరు, అక్టోబర్ 17, ప్రభాతవార్త*

కల్లూరులోని విజ్ఞాన్ విద్యానికేతన్ పాఠశాలకు చెందిన యాజమాన్యం, ప్రధానోపాధ్యాయులు, జిల్లా ప్రైవేట్ పాఠశాలల కార్యదర్శిగా సేవలందిస్తున్న షేక్ ఇస్మాయిల్‌కు అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా శ్రీరామానుజ ఫౌండేషన్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో తెలుగు విశ్వవిద్యాలయంలో తెలంగాణ హోంశాఖా మంత్రి మహమ్మద్ అలీ, మాజీ స్పీకర్, ప్రస్తుత ఎమ్మెల్సీ షేక్ మధుసూధనాచారి చేతుల మీదుగా ఉత్తమ బోధనలను బట్టి బెస్ట్ కరస్పాండెంట్ అవార్డును, ప్రశంసాపత్రాన్ని అందుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య, ఎంపీపీ బీరవల్లి రఘు, జట్పీటిసి కట్టా అజయ్‌కుమార్, ప్రైవేట్‌పాఠశాలల యాజమాన్య కమిటీ, మండల ప్రజాప్రతినిధులు, పేరెంట్స్ కమిటీ, ఉపాధ్యాయ సిబ్బంది, పలువురు ప్రముఖులు హాజరై ఆయన్ను అభినందించారు.

## ఫైలేరియా మందుల పంపిణీపై అవగాహన సమావేశం



*తల్లాడ, ప్రభాతవార్త, అక్టోబర్ 17*

తల్లాడ రైతువేదికలో వైద్యాధికారి డాక్టర్ వి నవ్యకాంత్ అధ్యక్షతన ఫైలేరియా మందుల పంపిణి గురించి అవగాహన సమావేశం సోమవారం జరిగింది. ఈ సందర్భంగా వైద్యాధికారి డాక్టర్ వి నవ్యకాంత్ మాట్లాడుతూ ఈనెల 20 నుండి 22 వరకు ఖమ్మం జిల్లాలోని 2 సంవత్సరాల నిండిన వారందరికీ సమూహికంగా ఫైలేరియా వ్యాధి నివారణకు మందుల పంపిణీ కార్యక్రమం జరుగుతోందని తెలిపారు. తల్లాడ మండలంలోని ప్రజలు, స్థానిక ప్రజాప్రతినిదులు, అంతా సహకరించి ఈ మాత్రలను తప్పకుండా వేసుకుని ఫైలేరియా వ్యాధి నుండి రక్షించుకోవాలన్నారు. ఈ ఫైలేరియా వ్యాధి నిర్మూలన కోసం స్థానిక ఆశా కార్యకర్తలు, ఎఎనెంలు, అంగన్వాడీ కార్యకర్తలు,గ్రామ దీపికలు,పంచాయతీ కార్యదర్శిలు అందరూ టీమ్‌లుగా ఏర్పడి ప్రతి ఇంటికి వచ్చి ఈ మాత్రలను పంపిణీ చేస్తారని చెప్పారు. ఈ మాత్రలను మింగటం వల్ల భవిష్యత్‌లో ఫైలేరియా వ్యాధి నుండి రక్షణ పొందవచ్చుని తెలిపారు. ఒకసారి ఫైలేరియా వ్యాధి సోకితే జీవితాంతము ఆ వ్యాధి వల్ల ఇబ్బందిపడాల్సి వస్తుందని, తప్పకుండా ఈ మాత్రలను వేసుకోవాలన్నారు ఈ శిక్షణ కార్యక్రమంలో ఎంపిఓ కె శ్రీదేవి,సిడిపిఓ కృష్ణకుమారి, హెల్త్ సూపర్వైజర్ కె పెద్ద పుల్లయ్య, రాజేశ్వరీ, వసంతకుమారి,పల్లెదవాఖానా వైద్యులు, ఎఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ టీచర్లు, గ్రామదీపికలు, సెర్ప్ ఎపిఎం శ్రీనివాస్ పాల్గొన్నారు.

## మైనార్టీ పాఠశాలలో దరఖాస్తులకు ఆహ్వానం

*మహబూబాబాద్ నెహ్రూసెంటర్, అక్టోబర్ 17, ప్రభాతవార్త:*

జిల్లాలోని మైనార్టీ గురుకుల పాఠశాలలో 2022-23 విద్యా సంవత్సరానికి గాను బాలబాలికల ప్రవేశాల కొరకు విద్యార్థినీ విద్యార్థులు దరఖాస్తులు చేసుకోవాలని జిల్లా మైనార్టీ సంక్షేమాధికారి బి. శ్రీనివాసరావు సోమవారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. పూర్తి వివరాల కోసం తొర్రూరు ప్రిన్సిపల్ ఫోన్ నెం.79950 57928, కురవి ప్రిన్సిపల్ సెల్ నెం.95509 50343, మహబూబాబాద్ ప్రిన్సిపల్ సెల్ నెం.73311 70852 సంప్రదించాలని కోరారు.

## వార్తా కథనానికి స్పందన

### బచ్చోడు ఎస్సీ కాలనీలో విద్యుత్ స్తంభాలు ఏర్పాటు





*తిరుమలాయపాలెం,అక్టోబర్ 17, ప్రభాతవార్త :*

మండల పరిధిలోని బచ్చోడు గ్రామంలోని ఎస్సీ కాలనీలో 8వ వార్డులో దళితులు భయంతో జీవనం కొనసాగిస్తున్నారు. 3 నెలల నుండి గ్రామాల్లో ఉన్న స్తంబాలు విరిగి విద్యుత్ వైర్లు కింద వేలాడుతుంటే ఎన్నిసార్లు చెప్పినా గ్రామ పంచాయితీ వారు విద్యుత్ అధికారులు పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, ఇటీవల వారనత పేపర్లో వచ్చిన కథనానికి విద్యుత్ అధికారులు స్పందించి ఎస్సీ కాలనీలో విద్యుత్ స్తంబాలను ఏర్పాటు చేసి తీగలను మరమ్మత్తులు చేశారు. విద్యుత్ అధికారులు ముందుగానే ఇలాంటి సమస్యలను పరిష్కరిస్తే ప్రమాదాలు జరగవని ఈ సందర్భంగా వివిధ పార్టీల నాయకులు, గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.

## టీఆర్ఎస్ అభ్యర్థి గెలుపే లక్ష్యంగా ప్రచారం



*తిరుమలాయపాలెం, అక్టోబర్ 17,, ప్రభాతవార్త :*

మునుగోడు నియోజకవర్గంలో టీఆర్ఎస్ అభ్యర్ధి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి గెలుపే లక్ష్యంగా ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎమ్మెల్సీ టీఆర్ఎస్ జిల్లా అద్యక్షులు తాత మధు ఆద్వర్యంలో మునుగోడు నియోజకవర్గంలోని కొంపల్లి గ్రామంలో తిరుమలాయపాలెం పీఏసీఎస్ వైస్ చైర్మన్ చామకూరి రాజు, బిల్లగిరి ధనుంజయ, గ్రామ శాఖ అద్యక్షులు పరికిపల్లి చంద్రశేఖర్, కొంపల్లి గ్రామంలో కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డిలు గెలుపే లక్ష్యంగా ప్రతి ఇంటికి తిరుగుతూ ఓటర్లను ఆకర్షిస్తూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా చామకూరి రాజు మాట్లాడుతూ.... మునుగోడులో కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి గెలుపును ఎవరు ఆపలేరని, ఎవ్వరు ఎన్ని కుట్రలు చేసిన ఆయన గెలుపు ఖాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో వీరమల్ల యాదయ్య, బోలెమల్ల సాయిలు బోయపత్రి సైదులు తదితరులు విస్తృతంగా ఇంటింటి ప్రచార నిర్వహిస్తున్నారు.

## దండి కెనాల్‌లో పడి మరిపెడవాసి మృతి

*మరిపెడ, అక్టోబర్ 17, ప్రభాతవార్త:*

ప్రమాదవశాత్తు దండి కెనాల్‌లో పడి మరిపెడ మున్సిపాలిటీకి చెందిన ఒక యువకుడు ఆదివారం అర్ధరాత్రి మృతి చెందాడు. వివరాల్లోకి వెళితే గూడూరు సాయికుమార్ (27) తన స్నేహితులతో కలిసి కారులో శ్రీశైలం ప్రాజెక్టు చూడటానికి వెళ్తున్న క్రమంలో నల్గొండ జిల్లా – మహబూబ్‌నగర్ సరిహద్దులో ఉన్న దండి కెనాల్ వద్ద సెల్ఫీ ఫొటోలు దిగుతున్న క్రమంలో ప్రమాదవశాత్తు కాలు జారి కెనాల్‌లో పడ్డాడు. స్థానికులు ఒడ్డుకు చేర్చేలోగా మృతి చెందాడు. మృతునికి తల్లిదండ్రులు, భార్య, ఒక కుమార్తె ఉన్నారు.

## కారు, బైక్ ఢీ ఒకరు మృతి

*తొర్రూరు, అక్టోబర్ 17, ప్రభాతవార్త:*

కారు, ద్విచక్ర వాహనం ఢీకొని ఒకరు మృతి చెందిన సంఘటన డివిజన్ కేంద్రంలో దుబ్బతండ ప్రాంతంలో సోమవారం చోటుచేసుకుంది. పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. జనగాం జిల్లా, పాలకుర్తి మండలం, దర్దెపల్లి గ్రామానికి చెందిన మేక సతీష్ కుమార్ అనే వ్యక్తి జిల్లాలోని దంతాలపల్లి మండలం రేపోని గ్రామానికి భార్యతో పాటు పిల్లలను తీసుకురావడానికి ద్విచక్ర వాహనంపై వెళ్తున్న క్రమంలో ఖమ్మం వైపు నుండి గుంటూరు ప్రాంతానికి చెందిన ఎపి09బిఎక్స్4356 అనే మారుతీ కారు ఢీకొనగా అక్కడికక్కడే మృతి చెందారు. ఈ సంఘటనపై మృతుని భార్య మానస పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని 2వ ఎస్సై రాంజీ నాయక్ తెలిపారు.

## ఖమ్మం రూరల్‌లో పర్యటించిన మాజీ ఎంపీ



*ఖమ్మం రూరల్,అక్టోబర్ 17 ప్రభాతవార్త:*

టీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి సోమవారం ఖమ్మం రూరల్ మండలంలో పర్యటించారు. పర్యటనలో భాగంగా పోలేపల్లిలో తొండల రాంబాబు కుమార్తె ఇటీవల అనారోగ్యంతో చనిపోగా వారి కుటుంబాన్ని పరామర్శించారు. ఆమె ఆత్మకు శాంతి కలగాలని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పోలేపల్లి ఎంపిటిసి కె.కళమ్మ కంటి సమస్యతో బాధపడుతుంటే పరామర్శించారు. పల్లెగూడెంలోని సిఎంఆర్ ఫంక్షన్‌హాల్‌లో జరుగుతున్న ఓ వేడుకకు హాజరయ్యారు. ఈ పర్యటనలతో పొంగులేటి వెంట టీఆర్ఎస్ రాష్ట్ర నాయకురాలు మద్దినేని బేబి స్వర్ణకుమారి, డిసిసిబి డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య, అజ్మీర అశోక్ నాయక్, మద్ది కిశోర్‌రెడ్డి, మద్ది మల్లారెడ్డి, ఎంపిటిసి సంధ్యారాణి, తిప్పిరెడ్డి రాజశేఖర్‌రెడ్డి, తాళ్ళపల్లి రవి, యువనేత గోపి, కొణిజర్ల ఎంపిపి గోసు మధు, దుంపల రవి, మంకెన నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణయ్య ఆశయాల సాధన కోసం ఉద్యమించాలి



*నేలకొండపల్లి, అక్టోబర్ 17 ప్రభాతవార్త:*

సిపిఐ సీనియర్ నాయకుడు కర్నాటి కృష్ణయ్య ఆశయల సాధన కోసం ప్రతి ఒక్కరు ఉద్యమించాలని నేలకొండపల్లి మండల సిపిఐ కార్యదర్శి కర్నాటి భానుప్రసాదు పిలుపు నిచ్చారు. సోమవారం నేలకొండపల్లిలోని కర్నాటి కృష్ణయ్య భవన్ నందు మండల సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో మాజీ శాసనసభ్యుడు, సిపిఐ సీనియర్ నాయకుడు స్వర్గీయ కర్నాటి కృష్ణయ్య 24వ వర్ధంతి సభ పార్టీ నాయకుడు నంబూరి నారాయణ అధ్యక్షతన జరిగింది. తొలుత కర్నాటి కృష్ణయ్య స్థూపం వద్ద సిపిఐ పార్టీ జండాను ఆపార్టీ నాయకుడు కాశబోయిన అయోధ్య ఎగురవేసారు. అనంతరం కృష్ణయ్య చిత్రపటం కు పలువురు నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా మండల నాయకులు కనకబండి సీతారాములు, మండల సిపిఐ సహాయ కార్యదర్శి మారిశెట్టి వెంకటేశ్వరరావు, నాయకులు మచ్చా రఘుపతిరావు, మచ్చా రేణుక, పాల్తియా శ్రీను, మాళోత్ అయోధ్య, తేజావత్ రూప్లా, భూక్య వెంకటేశ్వరరావు, చావా వంశీ, దాసరి స్వామినాధం, మేకల పుల్లయ్య, కర్నాటి నళినీ తదితరులు పాల్గొన్నారు.

## పిహెచ్‌సి డాక్టర్‌గా మణిదీప్ బాధ్యతలు

*నేలకొండపల్లి, అక్టోబర్ 17 ప్రభాతవార్త:*



నేలకొండపల్లి పిహెచ్‌సి వైద్యాధికారిగా డాక్టర్ మణిదీప్ సోమవారం భాద్యతలు స్వీకరించారు. పిహెచ్‌సి పరిధిలోని ఆరు సబ్ సెంటర్‌ల పరిధిలో అన్ని నేషనల్ హెల్త్ ప్రోగ్రామ్స్ డాక్టర్ మణిదీప్ పర్యవేక్షిస్తారు. ఇప్పటి వరకు నేలకొండపల్లి పిహెచ్‌సి ఇన్‌ఛార్జ్ వైద్యాధికారిగా ఉన్న కూసుమంచి పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ శ్రీనివాస్ డిడివోగా కొనసాగనున్నారు.




## బిజేపి అధికారంలోకి రావడం ఖాయం



*నేలకొండపల్లి, అక్టోబర్ 17 ప్రభాతవార్త:*

రాభోయే రోజులలో తెలంగాణాలో బిజేపి పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని బిజేపి కిసాన్‌మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొండపల్లి శ్రీధర్‌రెడ్డి వెల్లడించారు. సోమవారం నేలకొండపల్లి నందు మండల బిజేపి పార్టీ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి నరేంద్రమోడి చిత్రపటంకు ఆయన పాలాభిషేకం చేసారు. అలాగే, రైతులు మెట్టెల నాగేశ్వరరావు, లొడంగి పర్వతాలుకు ఆయన శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కొండపల్లి శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ కేంద్రంలోని ప్రధాని నరేంద్రమోడి ప్రభుత్వం అమలు చేస్తున్న కిసాన్ సమ్మాన్‌నిధి యోజన్ క్రింద దేశ వ్యాప్తంగా 12 కోట్ల మంది రైతులకు వారి అకౌంట్‌లలో రూ. 2వేలు చొప్పున జమ అవుతున్నాయని ఆయన చెప్పారు. బిజేపి పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులకు అనుకూలంగా నిర్ణయాలు తీసుకుంటుంన్నదని ఆయన చెప్పారు. పెరిగిన ఎరువుల ధరల సబ్సిడీ మొత్తాన్ని కేంద్ర ప్రభుత్వమే భరిస్తుందని ఆయన చెప్పారు. భూసార పరీక్షల కోసం రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం నిధులను ఇస్తున్నదని ఆయన అన్నారు. దేశ ప్రజల కోసం అనేక సంక్షేమ, అభివృద్ధి పధకాలను అమలులోకి తెస్తున్నదని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో బిజేపి జిల్లా ప్రధాన కార్యదర్శి నున్నా రవికుమార్, జిల్లా కిసాన్‌మోర్చా అధ్యక్షుడు చావా కిరణ్, బిజేపి మైనార్టీ మోర్చా రాష్ట్ర నాయకుడు షేక్. షరీఫుద్దీన్, బిజేపి జిల్లా, మండల నాయకులు నాగలింగేశ్వరరావు, రమేష్, ఎల్లారావుగౌడ్, సంతోష్‌రెడ్డి, అనంతు ఉపేందర్‌గౌడ్, మీగడ గోపి, జ్ఞానరత్నం, చెరుకుపల్లి వెంకట్, నున్నా వెంకటేశ్వర్లు, ఆంజనేయుల తదితరులు పాల్గొన్నారు.

## పైలేరియా నిర్మూలనకు కృషి చేయండి



*నేలకొండపల్లి, అక్టోబర్ 17 ప్రభాతవార్త:*

పైలేరియా వ్యాధి నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని నేలకొండపల్లి పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ శ్రీనివాస్ వెల్లడించారు. సోమవారం నేలకొండపల్లి లోని రైతు వేదిక నందు స్ధానిక పిహెచ్‌సి ఆధ్వర్యంలో ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ టీచర్‌లు, వాలెంటీర్‌లు, వైద్య సిబ్బందికి శిక్షణా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో డాక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ జాతీయ ఆరోగ్య కార్యక్రమంలో భాగంగా పైలేరియా (భోదవ్యాధి) నిర్మూలన కోసం ఈ నెల 20,21,22 తేదీలలో అన్ని గ్రామాలలోని ప్రజలకు ఆల్బెండజోల్ మాత్రలు, డిఇసి, జెవర్‌మెటిన్ (హైవర్‌మెటిన్) మాత్రలు మింగించనున్నట్లు ఆయన చెప్పారు. ఈ మాత్రలు రెండు ఏళ్ళు పైబడిన వారందరికి వేయడం జరుగుతుందని, దీని వలన భోదవ్యాధి రాకుండా నివారించవచ్చునని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంను విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో స్ధానిక పిహెచ్‌సి డాక్టర్ మణిదీప, డాక్టర్ మణిబాబు, డాక్టర్ శామిని, పిహెచ్‌ఎన్ చావా దుర్గ, వాణి, హెచ్‌ఇవోలు వీరన్న, చంద్రశేఖర్, గోపికృష్ణా, హెల్త్ సూపర్‌వైజర్‌లు కే.వాణి, ఏడుకొండలు, మన్నన్, ఏఎన్‌ఎంలు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులకు మంత్రి శంకుస్థాపన

**కార్పొరేషన్ అక్టోబర్ 17 ప్రభాతవార్త:**
ఖమ్మం నగరంలో పలు డివిజన్‌లలో రూ. 1.35కోట్లతో నిర్మించనున్న సిసి డ్రైన్స్ నిర్మాణ పనులకు రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్, ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజలు శంకుస్థాపన చేశారు. ఖమ్మం నగరంలోని 56వ డివిజన్ ద్వారకానగర్‌లో రూ. 45 లక్షలు, 51వ డివిజన్ ఎన్నెస్పీ క్యాంపు నందు రూ. 45 లక్షలు, 39వ డివిజన్ మెదర బజార్‌లో రూ. 45 లక్షలు మొత్తం రూ.1.35 కోట్లతో నిర్మించనున్న సిసి సైడ్ డ్రైన్స్ నిర్మాణ పనుకు మంత్రి శంకుస్థాపనలు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఆదర్శ్ సురభి, కార్పొరేటర్లు పైడిపల్లి రోహిణి సత్యనారాయణ, శీలంశెట్టి రమావీరభద్రం, మదూరి ప్రసాద్, ఎంఈ రంజిత్, ఈఈ క్రిష్ణలాల్, డి.ఈలు స్వరూపరాణి, రంగారావు, సిబ్బంది, డివిజన్ నాయకులు ఉన్నారు.



## పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి ఫొటోగ్రఫీ, షార్ట్‌ఫిల్మ్ పోటీలు

**కొత్తగూడెం క్రైం, అక్టోబర్ 17 - ప్రభాతవార్త:**
పోలీస్ అమరవీరుల ప్రాణత్యాగాలను స్మరించుకుంటూ పోలీస్ ఫ్లాగ్‌డే సందర్భంగా ఈ నెల 31వ తేదీ వరకు పోలీస్‌శాఖ తరపున నిర్వహిస్తున్న పలు కార్యక్రమాల్లో భాగంగా పోలీసుల త్యాగాలు, పోలీస్ విధుల్లో ప్రతిభను తెలిపే విధంగా ఈ మధ్య కాలంలో తీసిన తక్కువ నిడివి గల షార్ట్ ఫిలిం, ఫోటోలను రాష్ట్రస్థాయి పోటీల కోసం ఈ నెల 23వ తేదీ లోపు ఎస్పీ కార్యాలయంలో అందించాలని జిల్లా ఎస్పీ వినీత్ తెలిపారు. ఈ పోటీల్లో పాల్గొని తమ ప్రతిభను చాటుకోవాలని కోరారు. ఇతర వివరాల కోసం 9440113300 నంబర్‌కు సంప్రదించాలని కోరారు.





## మణుగూరు ఏరియా సోలార్ పవర్ ప్లాంట్‌ను తనిఖీ చేసిన రక్షణ అధికారులు

**మణుగూరు, ప్రభాతవార్త, ఆక్టోబర్17:**
సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో 30 మెగావాట్ల సోలార్ ప్లాంట్‌ను సోమవారం 53వ రక్షణ పక్షోత్సవాల్లో భాగంగా రక్షణ తనిఖీ అధికారులు సందర్శించి పరిశీలించారు. అనంతరం రక్షణ తనిఖీ బృంధం కన్వీనర్ జీఎం(ఈఅండ్ఎం) ఎస్.నాగేశ్వ ర్‌రావు మాట్లాడుతూ సింగరేణి సంస్థ యాజమాన్యం ఉత్పత్తికి ఎంతో ప్రాధాన్యత ఇస్తుందని ప్రతి ఉగ్యోగి రక్షణ చర్యలు పాటించేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటుందన్నారు. ప్రతి ఒక్కరు పని ప్రదేశాల్లో రక్షణ సూత్రాలు తప్పనిసరిగా పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా, రక్షణ తనిఖీ బృందం అధికారులు ఫిజిరాల్డ్, నర్సిరెడ్డి, కేశవరావు, చంద్రలింగం, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న పోస్టుల వివరాలు అందజేయాలి

### - జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్

**కొత్తగూడెం, అక్టోబర్ 17 - ప్రభాతవార్త:**
ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న జూనియర్ అసిస్టెంట్, టైపిస్టు, కార్యాలయ సబార్డినేట్ వివరాలు అందజేయాలని జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రభుత్వ శాఖల్లో ఖాళీల వివరాలు, కేజీబీవీ విద్యార్థులకు వైద్యసేవలు, ఎస్‌సీఏ నిధులు ద్వారా చేపట్టిన పనులు, దళితబంధు, గ్రామ పంచయతీ భవననిర్మాణాలు, జిల్లా వెబ్‌సైట్‌లోశాఖల సమాచారం అప్‌లోడ్, ఆస్పత్రుల్లో బయోమెట్రిక్ హాజరు, బూస్టర్ డోస్ ప్రక్రియ తదితర అంశాలపై ఆయన సమీక్షించారు. ప్రరుభుత్వ ఉద్యోగాలు చేస్తూ మరణించిన కుటుంబ సభ్యులకు ఉద్యోగ అవకావం కల్పనకు కారుణ్య నియామకాలు



చేపట్టేందుకు ఖాళీగా ఉన్న పోస్టుల వివరాలు అందజేయాలన్నారు. కోవిడ్ నియంత్రణకు చేపట్టిన బూస్టర్ డోస్ వ్యాక్సినేషన్ ప్రక్రియ జిల్లాలో 58 శాతం మాత్రమే జరిగిందని, వేగవంతం చేసేందుకు ఎంపీడీవోలు, ఎంపీవోలు చర్యలు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో డీఈవో సోమశేఖరశర్మ, డీపీవో రమాకాంత్, పీఆర్ ఈఈ సుధాకర్, ఆస్పత్రుల సమన్వయ అధికారి రవిబాబు నాయక్, డీడబ్ల్యూవో వరలక్ష్మి, ఎస్సీ కార్పోరేషన్ ఈడీ ముత్యం పాల్గొన్నారు.

## అసంక్రమిత రోగులకు కిట్‌బ్యాగులు పంపిణీ

**కొత్తగూడెం, అక్టోబర్ 17 - ప్రభాతవార్త:**
జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఎన్‌సీడీ కార్యక్రమం ద్వారా గుర్తించిన రక్తపోటు, మధుమేహం రోగులకు ఎన్‌సీడీ మందుల కిట్ బ్యాగులను జిల్లా కలెక్టర్ అనుదీప్ చేతుల మీదుగా



పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. తెలంగాన ప్రభుత్వం ఎన్‌సీడీ కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా బీపీ, షుగర్ రోగులకు మందులు పంపిణీ చేసేందుకు ఎన్‌సీడీ డ్రగ్ కిట్ బ్యాగులను సరఫరా చేసిందని కలెక్టర్ అన్నారు. ఈకార్యక్రమంలో వైద్యాధికారులు సుకృత, రవిబాబు, సురేష్, చేతన్, రాంప్రసాద్, కో ఆర్డినేటర్ శ్రీకాంత్, సోనియా, విజయలక్ష్మి, భవాని, ఆరోగ్యశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## పోడుభూముల సర్వేను త్వరిత గతిన పూర్తి చేయాలి

### -ఆర్లగూడెం గ్రామపంచాయతీలో జరుగుతున్న సర్వే పనులను పరిశీలించిన ఐటిడిఏ పీవో

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**



రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు పోడు భూములు సర్వేను త్వరిత గతిన పూర్తి చేయాలని భద్రాచలం ఐటిడిఏ పీవో గౌతమ్‌పోట్రూ సిబ్బందిని ఆదేశించారు. దుమ్ముగూడెం మండలంలోని పెద్ద ఆర్లగూడెం గ్రామపంచాయతీలో ఫారెస్టు అదికారులు, కార్యదర్శులు నిర్వహిస్తున్న పోడు భూముల సర్వేను సోమవారం ఆయన పరిశీలించారు. ఆర్లగూడెం గ్రామశివారులో పోడుభూముల సర్వేను క్షేత్రస్థాయిలో పర్యటించి రికార్డులను పరిశీలించారు. ఆర్లగూడెం గ్రామపంచాయతీ పరిధిలో ఎన్ని ధరఖాస్తులు వచ్చాయి. ధరఖాస్తులలో ఉన్న విస్తీర్ణంలో తేడాలు ఏమైనా ఉన్నాయా అనే అంశాన్ని పరిశీలించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అధికారుల మధ్య సమన్వయంతో సర్వే నిర్వహించాలని ఆయన తెలిపారు. గతంలో సర్వే చేసిన భూములను సంబంధించిన హక్కుదారులు మృతిచెందితే వారి యొక్క వారసులకు గ్రామసభలో చర్చించిన తరువాత నిజమైన వారసులైతే వారికి భూములు చెందే విధంగా గ్రామసభ తీర్మానం అయిన తరువాతనే రికార్డులు పొందు పరచాలని, సర్వే నిర్వహించేటప్పుడు గ్రామసభలు నిర్వహించేటప్పుడు తప్పనిసరిగా గ్రామస్తుల సంతకాలు తీసుకోవాలని ఆయన సిబ్బందికి తెలిపారు. ఆంధ్ర, తెలంగాణల సరిహద్దులో ఉన్న రైతుల భూములకు సంబంధించిన సమస్యలు ఏమైనా ఉంటే ఆ భూముల సర్వేను నిలిపివేయాలని, ఉన్నతాధికారుల మార్గదర్శకాలు వచ్చిన తరువాత సర్వేను పూర్తి చేసి రైతులకు న్యాయం చేయడానికి కృషి చేస్తారని ఈ సందర్భంగా రైతులకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో దుమ్ముగూడెం తహసిల్దార్ చంద్రశేఖర్, ఆర్ఐ ఆదినారాయణ, ఆర్‌వోఎఫ్ఆర్‌డీటీ శ్రీనివాస్, ఫారెస్టు బీట్ ఆఫీసర్ అన్నపూర్ణ, స్థానిక సర్పంచ్ కొర్సా సునీత, ఎఫ్ఎస్‌వో భాగ్యనాయక్, ఉపసర్పంచ్ కొర్సా నర్సింహారావు, ఎంపీవో ముత్యాలరావు, పంచాయతీ కార్యదర్శి నరేష్ పాల్గొన్నారు.

# దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి

### -జిల్లా కలెక్టర్ విపి గౌతమ్

**ఖమ్మం, అక్టోబర్ 17 ప్రభాతవార్త:**
ప్రజావాణిలో సమర్పించిన ధరఖాస్తులకు ప్రాధాన్యత నిచ్చి త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా పరిషత్ మందిరంలో నిర్వహించిన గ్రీవెన్స్‌డేలో ఆర్జీదారుల నుండి కలెక్టర్ దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఖమ్మం అర్బన్ మండలం రామన్నపేటకు చెందిన చౌదపు నరేష్ తాను పిఎంఈజిపి పథకం క్రింద రూ. 5లక్షల మంజూరుకు దరఖాస్తును 3/2020లో సమర్పించినట్లు, ఇంకనూ మంజూరు విషయంలో సమాచారం లేదని, మంజూరుకు కోరగా పరిశీలించి తగు చర్యలు తీసుకోవాల్సిందిగా ఎల్టీఎంను కలెక్టర్ ఆదేశించారు. సింగరేణి మండలం, గ్రామం నుండి వాసిరెడ్డి సంపత్‌కుమార్ గ్రామంలోని శ్రీశ్రీ కోట మైసమ్మతల్లి దేవాలయ పునర్నిర్మాణ పనులు, పూజారుల జీతాలు, ఆర్థిక లావాదేవీలపై విచారణ చేయాలని కోరాగా, ఏసీ, ఇండోమెంట్‌నీ విచారణ చేసి నివేదిక సమర్పణకు కలెక్టర్ ఆదేశించారు. కామేపల్లి మండలం ఊటురు గ్రామ పంచాయతీ నుండి ఏపూరి శ్రీనివాసరావు తనకు సింగరేణి మండలం కోమట్లగూడెం రెవెన్యూ పరిధిలో సర్వే





నెం.247లో తనకు వారసత్వంగా రావాల్సిన భూమిని ఇప్పించగలందులకు కోరగా, ధరణి సూపరిటెండెంట్‌ను పరిశీలనకై కలెక్టర్ ఆదేశించారు. ఖమ్మం ఇందిరానగర్ నుండి వైవి క్రిష్ణయ్య తనకు ఎర్రుపాలెం మండలం మీనవోలు గ్రామ సరేన నెం.310అ3, 302అ2లలో గల మూడు ఎకరాల భూమి నిషేదిత భూముల జాబితాలో ఉన్నట్లు, అట్టి దానిని తొలగించుటకు కోరగా తహశీల్దార్‌ను విచారణ చేసి నివేదిక సమర్పణకు కలెక్టర్ ఆదేశించారు. మదుపల్లిలోని లెదర్ పార్కు భూముల అక్రమణకు గురయ్యాయని లెదర్ పార్కు సభ్యులు చర్యలకై కోరగా అదవు కలెక్టర్, ఆర్డీవోలను తనికీ చసి నివేదిక సమర్పణకు కలెక్టర్ ఆదేశించారు. రఘునాథపాలెం మండలం చింతగుర్తి గ్రామం నుండి వాంకుడోత్ సుక్యా తనకు మంజూరైన అసైన్డ్ భూమిని ఇప్పించగలందులకు కోరగా తహశీల్దార్ విచారణ చేసి తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గ్రీవెన్స్‌డేలో అదనపు కలెక్టర్ స్నేహలత మొగిలి, ఎన్.మధుసూదన్, జిల్లా రెవెన్యూ అధికారి శిరీష, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.